# రెండు సంవత్సరాలుగా రావాల్సిన పంటలు బీమాను విడుదల చేయాలి.

## - వైఎస్ఆర్సిపి కడప జిల్లా రైతు విభాగం ప్రధాన కార్యదర్శి ముత్తుకూరు మస్తాన్ రెడ్డి.



వేంపల్లె కదిలించే వార్త మే 15

కడప జిల్లాలో రెండు సంవత్సరాలుగా పంట బీమా విడుదల చేయాలని వైఎస్ఆర్సిపి కడప జిల్లా రైతు విభాగం ప్రధాన కార్యదర్శి ముత్తుకూరు మస్తాన్ రెడ్డి కోరారు .జిల్లాలో 2024 -25 అలాగే 2025 -26 ఖరీఫ్ రబీ రెండు పంటలకు రైతులు పంటలకు ప్రీమియం చెల్లించారు. ఇంతవరకు రెండు సంవత్సరాలు గడుస్తున్నా రైతులకు ఒక్క రూపాయి కూడా బీమా విడుదల కాలేదు. గత ప్రభుత్వం వైఎస్ఆర్సిపి ముఖ్యమంత్రిగా ఉన్న జగన్మోహన్ రెడ్డి రైతుల మీద ఒక్క రూపాయి కూడా భారం పడకుండా ప్రభుత్వమే ప్రీమియం చెల్లించేది. ప్రతి సంవత్సరం బీమా విడుదల చేసేవారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం వచ్చాక రెండు సంవత్సరాలు రైతుల దగ్గర నుంచి ఖరీఫ్.రబీ సీజన్ల కు రైతులు ప్రీమియం చెల్లించారు. కూటమి ప్రభుత్వం రైతుల ప్రభుత్వం అని గొప్పలు చెప్పుకుంటూ పోతుంది కానీ రైతులు పెట్టిన పంటలు చేతికి రాక నష్టపోయారు, రైతులకు బీమా, ధీమాగా ఉంటుందిని పంటకు ప్రిమయం చెలిశారు. రెండు సంవత్సరాలుగా బీమా విడుదల కలేదు ఇప్పటికైనా కూటమి ప్రభుత్వము కళ్ళు తెరిచి మా నాయకుడు జగన్మోహన్ రెడ్డి పై విమర్శించడం ఆపేచి రైతులపై దృష్టి పెట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. రైతులకు రావాల్సిన రెండు సంవత్సరాలుగా భీమా విడుదల చేయాలని రైతుల తరపున వైఎస్ఆర్సిపి రైతు విభాగం కోరుతుంది అని తెలిపారు.

# అనాధలను ఆదుకోవడం మానవ ధర్మం.

## - భా.జ పా జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్.



వేంపల్లె కదిలించే వార్త మే 15

అనాధలను ఆదుకోవడం మానవ ధర్మం అని భాజపా జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్ అన్నారు.అమెరికా లో స్థిరపడ్డ తన మిత్రుడు తొండమనాటి సుభాష్ కుమార్తె హాసిని జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు వేంపల్లి రాజీవ్ నగర్ కాలనీలో ఉన్న అమ్మ అనాధాశ్రమంలో వృద్ధుల మధ్య కేక్ కట్ చేసి అన్న వితరణతో పాటు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత 28 సంవత్సరాలుగా సమాజంలో నిరధారణ కు గురైన వృద్ధులను చేరదీసి వారిని సొంతవారిలా చూసుకుంటున్న దేరంగుల వెంకటసుబ్బయ్యను అభినందించారు. సమాజంలో ప్రతి ఒక్కరూ సేవా భావాన్ని అలవర్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పుష్పలత నాయక్ ఘనబోయిన రవి యాదవ్ సలీం ప్రసాద్ సురేష్ ఆశ్రమ నిర్వాహకుడు దేరంగుల వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్రస్థాయి పోటీ పరీక్షలో ' ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ విద్యార్థుల ఉత్తమ ప్రతిభ '






**పులివెందుల కదిలించే వార్త మే 15**

ఈ ఏడాది 2026 తమ కళాశాల విద్యార్థులు ఏపీ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ నిర్వహించిన 'ఏపీ పీజీఈసెట్' పరీక్షలో రాష్ట్రంలోనే ప్రథమ మరియు ద్వితీయ ర్యాంకులు సాధించారని పులివెందుల ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎమ్. మాధవ తెలిపారు. కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎమ్. మాధవ మాట్లాడుతూ ఈ ఏడాది ఏపీ పీజీఈసెట్ ప్రకటించిన ఫలితాల్లో ఫుడ్ టెక్నాలజీ సబ్జెక్టుకు సంబంధించి, సుప్రియ అనే కళాశాల విద్యార్థినికి రాష్ట్రంలో మొదటి ర్యాంకు వచ్చిందని, అలాగే కావ్యప్రియ అనే మరో విద్యార్థినికి రాష్ట్రంలో రెండవ ర్యాంకు వచ్చిందని, ఈ ఫలితాలు పులివెందుల ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ కళాశాలకు, ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయానికి గర్వకారణమని తెలిపారు. అలాగే ఇద్దరు విద్యార్థులు కావ్య ప్రియ, రాజ్ కుమార్ నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ద్వారా నిర్వహించబడే కామన్ యూనివర్సిటీ ఎంట్రన్స్ టెస్ట్ పోటీ పరీక్షలో కూడా అర్హత సాధించారని తద్వారా కేంద్ర విశ్వవిద్యాలయాలలో పీజీ అభ్యసించుటకు ప్రవేశం పొందడానికి అర్హత సాధించిందని తెలిపారు. రాబోయే ఐకార్ పీజీ పోటీ పరీక్షలో మరింత మంది విద్యార్థులు ఇటువంటి ఉత్తమ ఫలితాలు సాధిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రతిభ చాటిన ఇద్దరు విద్యార్థినులును, ఇటువంటి ఉత్తమ ఫలితాలకు కారణమైన కళాశాల అధ్యాపకులను అసోసియేట్ డీన్ డాక్టర్ ఎమ్. మాధవ ప్రత్యేకంగా అభినందించారు. గత సంవత్సరం లాగే ఈ సంవత్సరంలో కూడా గేట్ వంటి పోటీ పరీక్షలలో తమ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారని తెలిపారు. ఇటువంటి ఉత్తమ ఫలితాలకు కారణం అంకితభావం గల అధ్యాపకులు, తరగతుల బోధన, అత్యాధునిక ప్రయోగశాలలు పులివెందుల ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ కళాశాలలో ఉండడం వలన సాధ్యమైందని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎమ్. మాధవ మాట్లాడుతూ గత సంవత్సరం నుండి పులివెందుల ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ కళాశాలలో, ఎం.టెక్ (ఫుడ్ టెక్నాలజీ) "ఫుడ్ ప్రాసెస్ ఇంజినీరింగ్" కోర్సు కూడా ప్రారంభించామని తెలిపారు. కళాశాలలో ఎంటెక్ కోర్సు అభ్యసించాలనుకునే విద్యార్థులు తప్పనిసరిగా ఐకార్ పీజీ పరీక్ష "ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ గ్రూప్ సబ్జెక్టులో" రాసి, ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం నిర్వహించే కౌన్సిలింగ్ లో పాల్గొనాలని తెలియజేశారు.

# భక్తిశ్రద్ధలతో చౌడేశ్వరి అమ్మవారికి విశేష పూజలు



**పులివెందుల కదిలించే వార్త మే 15**

పులివెందుల పట్టణంలోని బ్రాహ్మణపల్లి రోడ్డు చౌడమ్మ వీధిలో కొలువైన శ్రీ రామలింగ చౌడేశ్వరి దేవస్థానంలో అమ్మవారికి భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. వైశాఖ మాసము చివరి శుక్రవారము పురస్కరించుకుని ఉదయస్తమాన ఆలయ ప్రధాన అర్చకులు ప్రవీణ్ స్వామి ఆధ్వర్యంలో అమ్మవారికి సుప్రభాత సేవ విశేష పంచామృతాభిషేకం,కుంకుమార్చన ,మహా మంగళహారతి తదితర పూజా కైంకర్యాలు అనంతరం అమ్మవారు విశేష పూల అలంకారంలో చౌడేశ్వరి అమ్మవారు విశేష పూల అలంకరణ లో భక్తులకు దర్శనమిచ్చారు.ప్రత్యేకించి ఆలయున ఉదయం 10.30 నిమిషములకు రాహుకాల దీపాలు వెలిగించి రాహుకాల పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు.16-05-2026 శనివారం అమ్మవారి జన్మతిథి అమావాస్య సందర్భముగా ఆలయములో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు అని తెలిపారు.ఈ సందర్భముగా ఆలయ నిర్వాహకులు రాజేంద్రప్రసాద్ ,అర్చకులు ప్రవీణ్ స్వామి మాట్లాడుతూ ప్రతి శుక్ర,పౌర్ణమి,అమావాస్య రోజున అమ్మవారికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి చీర వడిబయ్యము,కుంకుమార్చన,బోనాలు సమర్పించి తమ మొక్కలు చెల్లించుకోవడం జరుగుతుందన్నారు.ప్రత్యేకించి ఆది,మంగళ,శుక్రవారములు,పౌర్ణమి,అమావాస్య రోజున అమ్మవారికి 108 ప్రదక్షిణములు చేసి 108 పసుపు కొమ్ముల మాల సమర్పించి నమస్కరించిన యెడల కోరిన కోరికలు తీరుతాయని భక్తుల అపారమైనటువంటి నమ్మకము.ఆలయ ప్రాంగణం మొత్తము అమ్మవారి నామస్మరణతో మార్మోగాయి..ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు ,భక్తదులందరూ పాల్గొన్నారు

# ప్రతి శుక్రవారం 'డ్రై డే' పాటించాలి.

## - జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఖాజా మౌనద్దీన్.

**వేంపల్లె కదిలించే వార్త మే 15**

వేంపల్లె మండల పరిధిలోని అయ్యవారిపల్లె గ్రామంలో జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఖాజా మౌనద్దీన్ ఆధ్వర్యంలో ఫ్రైడే-డ్రైడే' (శుక్రవారం - పొడి రోజు) కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామంలోని పలు వీధుల్లో పర్యటించి, నిల్వ ఉన్న నీటిని పరిశీలించారు.ఈ కార్యక్రమం ఉద్దేశించి డాక్టర్ ఖాజా మౌనద్దీన్ చేసిన కీలక సూచనలు. దోమల నివారణ: వర్షాకాలం దృష్ట్యా నీరు నిల్వ ఉండే చోట దోమలు చేరి వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. డ్రై డే ప్రాముఖ్యత: ప్రతి శుక్రవారం తప్పనిసరిగా 'డ్రై డే' పాటించాలి. ఇంట్లోని ఎయిర్ కూలర్లు, ఫ్రిజ్ వెనుక భాగం, పూల కుండీలు, పాత టైర్లు మరియు పగిలిన డబ్బాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని కోరారు.వ్యాధుల పట్ల అప్రమత్తత: డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. జ్వరం వచ్చిన వెంటనే నిర్లక్ష్యం చేయకుండా సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రిని సంప్రదించాలని తెలిపారు.పరిశుభ్రతే రక్షణ: దోమల నియంత్రణకు ప్రతి ఒక్కరూ సహకరించాలి. నిల్వ ఉన్న నీటిపై ఆయిల్ బాల్స్ వేయడం లేదా బ్లీచింగ్ పౌడర్ చల్లడం వంటి చర్యలు చేపట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో




డాక్టర్ పృథ్వి కుమార్ రెడ్డి, సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య, సీనియర్ అసిస్టెంట్ నరేష్, సూపర్ వైజర్లు అంకయ్య, అరుణాదేవి, సి.హెచ్.ఓ. భరణి, ఆరోగ్య కార్యకర్త భారతి, ఆశా కార్యకర్త వసుంధర తదితరులు పాల్గొన్నారు.

# అకటా! పాపాగ్ని నదీ గర్భంలో డంపింగ్ యార్డ్!

## - దరిద్ర కేంద్రంగా మారిన సంపద కేంద్రం

## - స్వచ్ఛభారత్, స్వచ్ఛ ఆంధ్ర కేవలం మాటల్లోనే.

## - ఆచరణలో మురికి భారత్, మురికాంధ్ర,మురికి వేంపల్లి .

## - డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి.

**వేంపల్లె కదిలించే వార్త మే15** ప్రధాని పదేపదే స్వచ్ఛభారత్ అంటుంటారు.ముఖ్యమంత్రి పదేపదే స్వచ్ఛంద్ర అంటుంటారు. కానీ ఆచరణలో మాత్రం మురికి భారత్, మురికి ఆంధ్ర మురికి వేంపల్లిగా తయారయ్యాయని రాజ్యసభ మాజీ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి ధ్వజమెత్తారు. శుక్రవారం కాంగ్రెస్ నాయకులు వేంపల్లి మేజర్ గ్రామపంచాయతీ ప్రక్కన ఉన్న పాపాగ్ని నదీ గర్భంలో గ్రామపంచాయతీ సిబ్బంది వేసిన డంపింగ్ యార్డ్ గుట్టలను పరిశీలించారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోనే వేంపల్లి గ్రామపంచాయతీ అతిపెద్ద మేజర్గ్రామ పంచాయతీ అని,దాదాపు 50 వేల మంది జనాభా ఉంటారని అన్నారు.గత మూడు నెలలుగా పంచాయతీ పారిశుద్ధ్య సిబ్బందికి జీతాలు ఇవ్వని కారణంగా వారు తమ బాధ్యతలను సక్రమంగా నిర్వహించడం లేదు . పర్యసానంగా వేంపల్లి గ్రామపంచాయతీ మురికి కూపంగా తయారైంది , డ్రైనేజీ కాలువలు ప్లాస్టిక్ వస్తువులతో, చెత్తాచెదారంతో నిండిపోయాయి. కొన్నిచోట్ల మురికి కుంటలుగా తయారైనాయి.రోడ్లమీద ఎక్కడ చూసినా మురికి దిబ్బలు దర్శనమిస్తాయి.పందులు,కుక్కలు, ఆవులు,ఈగలు, దోమలతో ప్రజలు సహజీవనం చేస్తున్నారు.డెంగు, మలేరియా, టైఫాయిడ్, అతిసార వ్యాధులు విజృంభిస్తున్నాయి.గ్రామంలో ఉన్న సంపద కేంద్రం ఉపయోగంలో లేదు.సంపద కేంద్రం దరిద్ర కేంద్రంగా దర్శనమిస్తోంది.గత కాంగ్రెస్ పాలనలోనే డంపింగ్ యార్డ్ కోసం పాములూరు గుట్టమీద స్థలాన్ని కేటాయించడం జరిగింది. కానీ పంచాయతీ సిబ్బంది దాన్ని ఉపయోగించుకోవడం లేదు.అప్పుడప్పుడు పనిచేసే పారిశుద్ధ్య సిబ్బంది పంచాయతీ చెత్తాచెదారాన్ని, మురికిని ట్రాక్టర్లో తీసుకువచ్చి పాపాగ్ని నదీ గర్భంలో వదులుతున్నారు.దీని కారణంగా పాపాగ్ని నదీ గర్భంలో చెత్తాచెదారం గుట్టలు గుట్టలుగా పేరుకుపోయింది.వర్షం వచ్చి



నదిలో నీరు ప్రవహిస్తే మొత్తం నది కలుషితమై నదీ పరివాహక ప్రజలు అంటువ్యాధులతో అనారోగ్యానికి గురవుతారు.కాబట్టి వెంటనే పారిశుద్ధ్య సిబ్బందికి పెండింగ్ బకాయిలు చెల్లించాలని, డంపింగ్ యార్డ్ గా పాములూరు గుట్టమీద కేటాయించిన స్థలాన్ని ఉపయోగించుకోవాలని,నదీ గర్భంలో డంపింగ్ యార్డ్ వద్దని, సంపద కేంద్రాన్ని వెంటనే అమలులోకి తేవాలని కాంగ్రెస్ నాయకులు పంచాయతీ అధికారులకు, రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో డి డి వో వెంకటసుబ్బయ్యను,ఈవో నాగభూషణ్ రెడ్డిని కలిసి వేంపల్లి గ్రామపంచాయతీ సమస్యలను వారి దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు డాక్టర్ సుబ్రహ్మణ్యం,పులివెందుల అసెంబ్లీ నియోజకవర్గపు సమన్వయకర్త ధ్రువ కుమార్ రెడ్డి, వేంపల్లి మండల శాఖ అధ్యక్షుడు రామకృష్ణ, చక్రాయపేట మండల శాఖ అధ్యక్షుడు రామాంజనేయరెడ్డి, వేముల మండల శాఖ అధ్యక్షుడు చాగలేటి వెంకటేశు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఉత్తన్న, తోపి రెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి, బద్రీనాథ్, వేమయ్య, తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సేవా సమితి ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ శిబిరాన్ని సందర్శించిన మండల రెవెన్యూ అధికారి.

**వేంపల్లె కదిలించే వార్త మే 15**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి ఉచిత శిక్షణ శిబిరాన్ని సందర్శించిన వేంపల్లె మండల రెవెన్యూ అధికారి మోహన్ కృష్ణను డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడమైనది.వేంపల్లె మండల రెవెన్యూ అధికారి మోహన్ కృష్ణ శిక్షణ శిబిరంలో మొదటిగా బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి శిక్షణ శిబిరాన్ని విద్యార్థులు సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు . ఇక్కడ మార్కులు ప్రధానం కాదని , జ్ఞానము సముపార్జన ప్రధానమని పిల్లలకు తెలియపరిచారు. అంతేకాకుండా ఇక్కడ నిర్వహిస్తున్నటువంటి సబ్జెక్ట్ ను, పరీక్షల గురించి ఆరా తీశారు. అయితే చిట్టచివరి పరీక్ష నందు ఏ పిల్లలైతే ప్రథమ, ద్వితీయ ,తృతీయ స్థానాలు వస్తారో వారికి బహుమతులు నా తరపున అందజేస్తానని తెలియపరిచారు. పిల్లలు యొక్క ఉత్సాహం చూసి అంబేద్కర్ సేవా సమితి సభ్యులను అభినందించారు. అంతేకాకుండా ఇక్కడ బోధిస్తున్నటువంటి ఉపాధ్యాయులైనటువంటి చింపిరి మీనాక్షి మేడం (గణితము) ,గురిగాళ్ల రామసుబ్బయ్య ( జీవశాస్త్రం),పి.పెద్ద యేసయ్యా (ఆంగ్లం),తాళ్లపల్లి విజయ్ కుమార్ (భౌతిక శాస్త్రం) వీరిని ప్రత్యేకంగా అభినందించారు. అంతేకాకుండా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నటువంటి బందెల రామాంజనేయులు చెర్మన్ ను ,



ఇల్లూరు పుల్లయ్య వైస్ చైర్మన్ ను , చింపిరి ఈశ్వరయ్య కార్యదర్శిని అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్ మాస్టర్ శ్రీనివాసులు రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# క్రమ శిక్షణ ఉంటేనే విద్యార్థికి భవిష్యత్తు.

## - తహశీల్దారు మోహన్ కృష్ణ.

**వేంపల్లె కదిలించే వార్త మే 15**

క్రమ శిక్షణ ఉంటేనే జీవితంలో విద్యార్థులకు బంగారు భవిష్యత్తు ఉంటుందని తాహసిల్దారు మోహన్ కృష్ణ పేర్కొన్నారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అంబేద్కర్ సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వేసవి శిక్షణ తరగతుల కేంద్రాన్ని శుక్రవారం తాహసిల్దారు మోహన్ కృష్ణ సందర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి శెలవుల్లో చెడు అలవాట్లుకు లోను కాకుండా ఉండేందుకు ఇంగ్లీష్, గణితం, సైన్స్, జనరల్ నాలెడ్జ్ పై విద్యార్థులు పట్టు సాధించేందుకు ఉచిత శిక్షణ తరగతులు పెట్టడం సంతోషకరమని చెప్పారు. ఉచిత వేసవి శిక్షణ తరగతులను ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రతి విద్యార్థి చదువుతో పాటు క్రీడల్లో పట్ల కూడ మొగ్గ చూపాలని కోరారు. చదువుపైనే ఎక్కువ శ్రద్ధ పెట్టాలని కోరారు. చెడు అలవాట్లుకు లోను అయితే జీవితం అంధకారం అవుతుందని చెప్పారు. చదువులో, క్రీడాల్లో రాణిస్తున్న వారిని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని కోరారు. శిక్షణ




తరగతుల్లో ప్రతిభ చూపుతున్న విద్యార్థులను తాహసిల్దారు అభినందించారు. ఈ కార్యక్రమంలో శిక్షణ నిర్వహకులు బందెల రామాంజనేయులు, ఇల్లూరు పుల్లయ్య, చిప్పిరి ఈశ్వరయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వినాయక సాగర్ లో ఆట వస్తువులు మరమ్మత్తు చేయండి.

## - ఇంచార్జి కమిషనర్ శారదా దేవి.

**తిరుపతి కార్పొరేషన్ కదిరించే వార్త 15 మే** తిరుపతి లోనగరపాలక సంస్థ పరిధిలోని వినాయక సాగర్ లో పాడైన ఆట వస్తువులను వెంటనే మరమ్మతులు చేసి పిల్లలకు అందుబాటులోకి తేవాలని ఇంచార్జి కమిషనర్ శారదా దేవి అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఉదయం నగరంలోని రైతు బజార్, న్యూ మారుతి నగర్, రాయల్ నగర్, వినాయక సాగర్ తదితర ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులతో పాటు ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తులను పరిశీలించారు. నగరంలో పారిశుద్ధ్య పనులను మరింత మెరుగ్గా చేపట్టాలని సూచించారు. ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పరిష్క రించాలని సూచించారు. వినాయక సాగర్ పరిశీలించి ఓపెన్ జిమ్, ఆట వస్తువులు మరమ్మత్తు చేయాలని అధికారులను ఆదేశించారు. స్విమ్మింగ్ పూల్ ను నిబంధనల మేరకు నిర్వహణ చేయాలని నిర్వాహకులను ఆదేశించారు. మురుగునీటి శుద్ధి చేసే ప్లాంట్ ను మరింత బాగా నిర్వహించాలని నిర్వాహకులను ఆదేశించారు. కమిషనర్ వెంట డిప్యూటీ కమిషనర్ అమరయ్య, ఏ సి పి పార్వతి ప్రియ, డిఈ రమణ, శానిటేషన్ సూపర్వైజర్లు చెంచయ్య, సుమతి తదితరులు ఉన్నారు.



# స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర పై అవగాహన కార్యక్రమం

## - మున్సిపల్ కమిషనర్ మునిస్వామి



పులివెందుల కదిలించే వార్త మే 15

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ప్లాస్టిక్ రహిత రాష్ట్రంగా రూపొందించే ప్రక్రియలో భాగంగా నిర్వహించే స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర అవగాహన కార్యక్రమాలను విజయవంతం చేయాలని మున్సిపల్ కమిషనర్ మునిస్వామి పిలుపునిచ్చారు. శుక్రవారం పత్రికలకు అందించినటువంటి సమాచారం మేరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ లక్ష్యాలలో భాగంగా పులివెందులలో ని శ్రీ రంగనాథ స్వామి కూరగాయల మార్కెట్ వద్ద శనివారం ఉదయం 9 గంటలకు నిర్వహించే స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర అవగాహన కార్యక్రమంలో పుర ప్రజలు మరియు పుర ప్రముఖులు పాల్గొని ప్రతిజ్ఞ కార్యక్రమాలను విజయవంతం చేయాలని పత్రికా ముఖంగా పిలుపునిచ్చారు.

# సాగు వ్యయం కొండంత- ధరల పెరుగుదల రవ్వంత

**- స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల అమలు ఎక్కడ?**

**- మద్దతు ధరలకు చట్టబద్ధత కల్పించాలని**

**- జిల్లా జెనరల్ సెక్రటరీ వై. వి. సుదర్శన్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు,**



కడప మే 15 కదిలించే వార్త పెరుగుతున్న సాగు ఖర్చులకు అనుగుణంగా మద్దతు ధరలు ప్రకటించకుండా, కేంద్ర ప్రభుత్వం రైతులకు అన్యాయం చేస్తోందని ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుల సంఘం కడప జిల్లా జెనరల్ సెక్రటరీ తీవ్రంగా ధ్వజమెత్తారు. శాస్త్రీయత లేకుండా ధరలు నిర్ణయించి, రైతులకు మేలు చేస్తున్నామని చెప్పుకోవడం విడ్డూరంగా ఉందని ఆయన మండిపడ్డారు. శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేసిన ఒక ప్రకటనలో కేంద్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలనుఆయన ఎండగట్టారు. గడిచిన వారంలోనే ఎరువుల ధరలు భారీగా పెరిగాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. 2014 ఎన్నికల సమయంలో బిజెపి ఇచ్చిన వాగ్దానాలను గుర్తు చేశారు. అధికారంలోకి వస్తే డాక్టర్ ఎం.ఎస్. స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల ప్రకారం సమగ్ర ఉత్పత్తి వ్యయానికి 50 శాతం అదనంగా (సి2o50శాతం) కలిపి మద్దతు ధర ఇస్తామని, రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని నమ్మబలికిన కేంద్రం, 12 ఏళ్లు గడుస్తున్నా ఆ మాట నిలబెట్టుకోలేదని దుయ్యబట్టారు. ప్రభుత్వ ఏజెన్సీలు మాత్రమే కాకుండా, ప్రైవేటు వ్యాపారులు కూడా కనీస మద్దతు ధర కంటే తక్కువకు కొనకుండా కఠిన చట్టాలు తీసుకురావాలని కోరారు. ఖరీఫ్ సాగుకు సిద్ధమవుతున్న వేళ, కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా తన మొండి వైఖరిని వీడి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని, లేనిపక్షంలో రైతాంగంతో కలిసి పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.


# ప్రతిభావంతులైన విద్యార్థులకు ఘన సన్మానం




మే 15 కదిలించే వార్త :- రణస్థలం

218 మందిని సత్కరించిన ఎచ్చెర్ల ఎమ్మెల్యే ఎన్ ఈ ఆర్ ఎచ్చెర్ల నియోజకవర్గంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతూ పదో తరగతి పరీక్షల్లో 550కు పైగా మార్కులు సాధించిన 218 విద్యార్థులకు ఎచ్చెర్ల శాసనసభ్యులు శ్రీ నడుకుదిటి ఈశ్వరరావు గారు ఘనంగా సన్మానించారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులను వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమక్షంలో శాలువ, జ్ఞాపికలతో సత్కరించి అభినందించారు. జిల్లా ఫస్ట్ వచ్చిన ఎస్.దేవి ప్రియ, సెకెండ్ వచ్చిన రమ్యశ్రీలను, అలాగే బీసీ హాస్టల్స్ లో స్టేట్ ఫస్ట్ వచ్చిన సాయి కార్తీక్ ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ నడుకుదిటి ఈశ్వరరావు ఎన్ ఈ ఆర్ మాట్లాడుతూ... అత్యుత్తమ ఫలితాలు సాధించిన ఈ విద్యార్థులు ఎచ్చెర్ల నియోజకవర్గానికి గర్వకారణం అన్నారు. భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించి ఆంధ్రప్రదేశ్‌కు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా విద్యాశాఖ అధికారి ఎ.రవి బాబు హాజరై విద్యార్థులను అభినందించారు. ఎన్ ఈ ఆర్ స్కూల్ ఆఫ్ ఎక్సెలెన్సు డైరెక్టర్ ఎన్. తేజ బాబు మాట్లాడుతూ ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడం విద్యార్థులకు మనం అందించే గొప్ప బహుమతి అన్నారు. ఈ చిన్న ప్రోత్సాహం రేపటి పెద్ద విజయాలకు నాంది కావాలని కోరుకుంటున్నానని తెలిపారు. కార్యక్రమం లో ఎచ్చెర్ల నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ శ్రీ సుగుణాకర్, నాలుగు మండలాల ఎంఈఓలు (రణస్థలం, ఎచ్చెర్ల, లావేరు, జి. సిగడం), నియోజకవర్గ బీజేపీ, టీడీపీ, జనసేన నాయకులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఎన్.సి.సి వార్షిక శిక్షణ శిబిరం [ఎటిసి -|] ప్రారంభం..





కడప మే 15 కదిలించే వార్త

కడప నగరం తెలుగుగంగా కాలనీలో ఎన్.సి.సి నగర్ నందు 30 ఆంధ్ర బెటాలియన్ ఎన్.సి.సి ఆధ్వర్యంలో వార్షిక శిక్షణ శిబిరం శిఎటిసి -×రి మే 15వ తేదీ నుంచి 25వ తేదీ వరకు నిర్వహించబడును. ఈ శిబిరాన్ని ప్రారంభిస్తూ క్యాంప్ కమాండింగ్ అధికారి కల్నల్ సూర్యనారాయణ మూర్తి మాట్లాడుతూ నాయకత్వ లక్షణాలు, దృఢ సంకల్పం, సమస్యలను ఎదుర్కోవడంలో ధైర్యాన్ని క్యాడెట్లు ఎన్.సి.సి శిక్షణ శిబిరంలో నేర్చుకుంటారని తెలిపారు. ఈ వార్షిక శిక్షణ శిబిరంలో కడప, అన్నమయ్య జిల్లాల నుంచి సుమారు 500 మంది క్యాడెట్లు పాల్గొంటున్నారని ఆయన వెల్లడించారు. మొదటి రోజు క్యాంపులో పాల్గొనే క్యాడెట్లు తమ పేర్లను నమోదు చేసుకున్నారు. శిబిరంలో డ్రిల్, మ్యాప్ రీడింగ్, ఎఫ్.సి.బి.సి, గుడారాల నిర్మాణము, ఫైరింగ్, రైఫిల్ విడిభాగాలను విడదీయడం, జోడించడం వంటి సైనిక అంశాలలో ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. అంతేకాకుండా క్యాడెట్లకు మోటివేషనల్ తరగతులు, మత్తు పదార్థాల వాడక నిర్మూలన, సైబర్ మోసాలపై అవగాహన వంటి సమకాలీన అంశాలపై ప్రత్యేక నిపుణులచే అవగాహన కల్పించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ క్యాంప్ కమాండెంట్ లెఫ్టినెంట్ కల్నల్ లలిత్ బాబు, ఎన్.సి.సి అధికారులు కెప్టెన్ డాక్టర్ నీలయ్య, లెఫ్టినెంట్ నాగ శేషాద్రి, కిరణ్ కుమార్, జయచంద్రబాబు, పరేడ్ శిక్షకులు సుబేదార్ సునీల్ కుమార్ మాలిక్, సుబేదార్ అనిల్ కుమార్, దిలీప్ పాల్, బాలకృష్ణ, శ్రీనివాసరెడ్డి మరియు ఆఫీస్ సూపరింటెండెంట్ సురేష్, సరస్వతి, మల్లేశ్వరి, పుష్ప రాజ్, రాజగోపాల్ రెడ్డి, తదితరులు క్యాడెట్లు పాల్గొన్నారు.

# ప్రభుత్వం అందించే సహాయంతో మహిళలు ఆర్థిక అభివృద్ధి సాధించాలి

**- తెలుగుదేశం పార్టీ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పేర్ల పార్థసారధి రెడ్డి**





వేముల కదిలించే వార్త మే 15

ప్రభుత్వం అందించే సహాయ సహకారాలతో మహిళలు ఆర్థిక అభివృద్ధి సాధించాలని తెదేపా మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పేర్ల పార్థసారధి రెడ్డి పేర్కొన్నారు. వేముల మండలం స్థానిక వేముల గ్రామంలో ఎగ్ కార్ట్ ను తెలుగుదేశం పార్టీ ఎక్స్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీ పేర్ల పార్థసారధి రెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు 100% సబ్సిడీ తో ఉచితంగా లక్ష రూపాయలు విలువ చేసే ఎగ్ కార్ట్ ను మంజూరు చేయడం హర్షనీయమని, డ్వాక్రా మహిళలను పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దడంలో భాగంగా వారికి మెరుగైన వ్యాపారం కోసం జీవనోపాధి కల్పనకు కృషి చేస్తున్నారని ప్రభుత్వం అందించే సహాయం తో డ్వాక్రా మహిళలు అభివృద్ధి వైపు అడుగులు వేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం ఆంజనేయులు, కమ్యూనిటీ కోఆర్డినేటర్ జ్యోతి, నాగేశ్వరి, జయపాల్, గంగరాజు గ్రామ సమాఖ్య అసిస్టెంట్లు పవన్ కుమార్, బాబావల్లి కుమారి ఎస్టిడి భాష,తదితరులు పాల్గొన్నారు.

# యువతలో క్రీడా స్ఫూర్తికి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహణ





కదిలించే వార్త:- రణస్థలం మే - 15,ఎచ్చెర్ల నియోజకవర్గ యువతలో క్రీడాస్ఫూర్తిని ప్రోత్సహించే లక్ష్యంతో యువనాయకుడు ఎన్. తేజ బాబు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎన్ ఈ ఆర్ ప్రీమియర్ లిగ్యూ-- మోడీ కప్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన గౌరవ ఎచ్చెర్ల శాసనసభ్యులు శ్రీ నడుకుదిటి ఈశ్వరరావు , ఆంధ్రప్రదేశ్ మంత్రి శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు గారి కుమారుడు కింజరాపు కృష్ణ మోహన్ నాయుడు “జేఆర్ పురం, కొండములగం” మొదటి మ్యాచ్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్ రాయల్ మేక్ రమణ, డి సి ఎం ఎస్ చైర్మన్ చౌదరి అవినాష్ , స్టేట్ కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ అన్నెపు భువనేశ్వర్ రావు, రణస్థలం మండల టీడీపీ అధ్యక్షులు లంక శ్యామ్, లావేరు మండల టీడీపీ అధ్యక్షులు ముప్పిడి సురేష్, జి. సిగడం మండల టీడీపీ అధ్యక్షులు కొమరాపు రవి కుమార్, ఎచ్చెర్ల మండల టీడీపీ అధ్యక్షులు బెందు మల్లేశ్, నాలుగు మండలాల కూటమి నాయకులు, యువత పాల్గొన్నారు.

# వాహన దారులు ప్రతి ఒక్కరూ లైసెన్స్ కలిగి ఉండాలి.

**- ఎస్ఐలు తిరుపాల్ నాయక్, తాహిర్ హుస్సేన్**



వేంపల్లె కదిలించే వార్త మే 15

వాహనదారులు ప్రతి ఒక్కరూ లైసెన్స్ కలిగి ఉండాలని అలాగే ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, ఎవరైనా ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్ఐ లు తిరుపాల్ నాయక్, తాయర్ హుసేన్ లు హెచ్చరించారు. శుక్రవారం పట్టణంలోని నాలుగు రోడ్ల కూడలిలో తన సిబ్బందితో కలిసి వాహన తనిఖీలు నిర్వహించారు. వాహన పత్రాలు, ఇన్సూరెన్స్ పత్రాలు, లైసెన్స్ లేని వారికి జరిమానాలు విధించారు. అనంతరం వారు వాహనదారులకు పలు సూచనలు, సలహాలు జారీ చేశారు. ద్విచక్ర వాహన దారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించి వాహనం నడపాలని అన్నారు. వాహనాల వెంట రికార్డులు తప్పని సరిగా ఉంచుకోవాలని అన్నారు. సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం ప్రమాదకరమన్నారు. నిబంధనలు ఎవరైనా అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుళ్లు శ్రీనాద్ రెడ్డి, శివ శంకర్, వెంకటేష్ పాల్గొన్నారు.

# పులివెందుల ఉర్దూ అకాడమీ ఉద్యోగి సస్పెండ్

**- చిత్తశుద్ధితో ఉర్దూ అకాడమీ ప్రక్షాళన**



పులివెందుల కదిలించే వార్త మే 15

ఉర్దూ అకాడమీ డైరెక్టర్ మహబూబ్ బాషా కదిలించే వార్త మే 15చిత్తశుద్ధితో ఉర్దూ అకాడమీ ప్రక్షాళన కొనసాగుతుందని వాటిలో భాగంగా నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తున్న ఉర్దూ అకాడమీ ఉద్యోగిని సస్పెండ్ చేయడం జరిగిందని ఉర్దూ అకాడమీ డైరెక్టర్ మహబూబ్ బాషా పేర్కొన్నారు. శుక్రవారం ఉర్దూ అకాడమీ వ్యవహారాలపై డైరెక్టర్ మహబూబ్ బాషా మాట్లాడుతూ గత వారం రోజులపాటు ఉర్దూ అకాడమీ చైర్మన్ ఫరూక్ శుబ్లీ మరియు వైస్ ఛైర్మెన్ ఖాదర్ ఖాన్ ఆధ్వర్యంలో ఆవో ఉర్దూ సీకో కార్యక్రమంలో భాగంగా ఈనెల 12వ తేదీన పులివెందుల కు చేరుకోవడం జరిగిందని, ఉర్దూ అకాడమీ రాష్ట్ర కార్యాలయం నుండి ఎప్పటికప్పుడు చైర్మన్ పర్యటన మరియు వివరాలు ఉద్యోగులకు తెలియజేసిన కూడా పులివెందుల ఇమామ్ భాష అనే అతను కనీసం స్పందించకపోవడం అలాగే పులివెందుల నుండి నా నియామకం జరిగి ఒక నెల జరిగిన కనీసం కలవలేకపోవడం వంటి విషయాలను చైర్మన్ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని అలాగే 12వ తేదీన పులివెందుల చేరుకున్న చైర్మన్ స్థానిక ప్రజలతో మరియు నాతోపాటు కలిసి ఉర్దూ అకాడమీ కార్యాలయం గురించి వాకపు చేస్తే అసలు తెరిచిన పాపాన పోవడం లేదు అని స్థానికులు ఆరోపించడం జరిగిందని వీటిని పరిగణలోకి తీసుకున్న గౌరవ చైర్మన్ క్రమశిక్షణ చర్యల్లో భాగంగా ఒక నెలరోజులపాటు సస్పెండ్ చేయడం జరిగిందని, ఉర్దూ అకాడమీ ప్రక్షాళన చేయబడుతున్న చైర్మన్ అత్యంత చిత్తశుద్ధితో అకాడమీలో మొన్న ఎప్పుడు లేని విధంగా పనిచేసే రాష్ట్ర ప్రభుత్వానికి మంచి పేరు తెస్తున్న చైర్మన్ ఫరూక్ శుబ్లీకి ఉర్దూ అకాడమీ పూర్తిగా బాసటగా ఉంటుందని మహబూబ్ బాషా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అక్కులు గారి విజయ్ కుమార్ రెడ్డి ఖాసీం వలి తదితరులు పాల్గొన్నారు

# పారిశుధ్యం మెరుగు కోసం సిబ్బంది పని చేయాలి.

**- స్పెషల్ అధికారి వెంకట సుబ్బయ్య.**



వేంపల్లె కదిలించే వార్త మే 15

వేంపల్లె పంచాయతీ పరిధిలోని ఆయా ప్రాంతాల్లో పారిశుధ్యం మెరుగు కోసం సిబ్బంది అందరూ పని చేయాలని పంచాయతీ స్పెషల్ అధికారి వెంకట సుబ్బయ్య పేర్కొన్నారు. శు క్రవారం స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఈఓ నాగభూషణం రెడ్డి అధ్యక్షతన పంచాయతీలో పని చేస్తున్న పారిశుధ్యం, వాటర్ స్కీం కింద పని చేస్తున్న సిబ్బందితో స్పెషల్ అధికారి వెంకట సుబ్బయ్య సమావేశం అయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వేంపల్లెలోని ఆయా ప్రాంతాల్లో చెత్త కుప్పలు ఎక్కడ పడితే అక్కడ ఉన్నట్లు చెప్పారు. పారిశుధ్య సిబ్బంది నిర్లక్ష్యంగా పని చేయడం వలన వేంపల్లెలో అధ్వానంగా ఉందని చెప్పారు. ప్రతి రోజూ రోడ్డుపై ఉన్న చెత్త కుప్పలను లేకుండ చేసే బాధ్యత పారిశుధ్య సిబ్బందిపైనే ఉందని చెప్పారు. తాగునీటి సమస్య కూడ లేకుండా చేసేందుకు వాటర్ స్కీం సిబ్బంది సక్రమంగా పని చేయాలని కోరారు. తాగునీటి సమస్య తలెత్తకుండా ఉండేందుకు ట్యాంకర్ల ద్వారా కూడ నీటిని సరఫరా చేయడం జరుగుతుందని తెలిపారు. పంచాయతీలో పని చేసే సిబ్బంది అందరూ కలిసి కట్టుగా పని చేస్తే వేంపల్లె పంచాయతీ రూపు రేఖలు మార్చేందుకు అవకాశం ఉంటుందని చెప్పారు. వేంపల్లె పంచాయతీలో ఆయా విభాగాల్లో 108 మంది సిబ్బంది పని చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి రోజూ పారిశుధ్యం, తాగునీటిపై సిబ్బంది దృష్టికి పెట్టాలని సూచించారు. పెండింగ్ జీతాలు కూడ వారం రోజుల్లోగా చెల్లిస్తామని సిబ్బందికి స్పెషల్ అధికారి హామీ ఇచ్చారు. అలాగే పిఎఫ్ డబ్బులు కూడ చెల్లించడం జరుగుతుందని తెలిపారు. పైపు లైన్లు లీకేజ్ లను కూడ మరమ్మతులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఆయా వీధుల్లో వీధి దీపాలు కూడ ఏర్పాటు చేస్తామని చెప్పారు. చెత్త ట్రాక్టర్లు పని చేయడం లేదని వాటిని మరమ్మతులు చేయాలని పారిశుధ్య సిబ్బంది స్పెషల్ అధికారిని కోరారు. అలాగే డ్రెయినేజీ కాలువలను శుభ్రం చేసేందుకు 8 మంది సిబ్బంది మాత్రమే ఉన్నట్లు స్పెషల్ అధికారి దృష్టికి తెచ్చారు. ట్రాక్టర్లుకు చెత్త ఎత్తడానికి కూడ సిబ్బంది తక్కువ ఉన్నట్లు తెలిపారు. సమస్యలు పరిష్కరం చేసేందుకు జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కరం చేస్తానని తెలిపారు. సిబ్బంది మాత్రం విధుల్లో నిర్లక్ష్యం వహించకుండా పని చేయడంతో పాటు తనకు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో పంచాయతీ కార్యదర్శి నాగభూషణం రెడ్డి, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆంజనేయస్వామి కోనేరులో ఉపాధి కూలీల చేత పూడిక తొలగింపు

### - టెక్నికల్ అసిస్టెంట్ రామ్ నాయక్



వేముల కదిలించే వార్త మే 15వేముల స్థానిక వంక గడ్డ ఆంజనేయస్వామి గుడి ప్రాంగణంలోని కోనేరులో ఉపాధి హామీపని లో భాగంగా ఈరోజు ఉపాధి కూలీల చేత పూడికను తీయించడం జరిగింది.వంకగడ్డ ఆంజనేయస్వామి గుడికి వందల సంవత్సరాలు చరిత్ర కలిగి ఉందని భక్తులు, ప్రజలు చెప్తున్నారు. జే ఈ మధుసూదన్ రెడ్డి సహాయ సహకారంతో పూడికను విజయవంతంగా తీయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ సిబ్బంది పవన్ కుమార్, గండి నాగభూషణం, కంప రాఘవేశ్వర, చిన్నసుబ్బారెడ్డి, చిట్టిబోయిన గంగయ్య, ఆటో రాజా భక్తులు ప్రజలు పాల్గొన్నారు.

# శ్రీవారి దర్శనం టికెట్లు ఇప్పిస్తానంటూ భక్తులను మోసం చేసిన వ్యక్తి అరెస్ట్

### - సోషల్ మీడియా, ఫోన్ కాల్స్ ద్వారా టి.టి.డి ఉద్యోగిగా పరిచయం చేసుకుని మోసం.

### - బాధితురాలి నుంచి రూ.65,000/- స్వీకరించి దర్శనం టికెట్లు ఇవ్వకుండా మోసం చేసిన

### - నిందితుడి వద్ద నుంచి రూ.45,000/- నగదు, మొబైల్ ఫోన్, బ్యాంక్ పాస్‌బుక్కులు స్వాధీనం.

తిరుమల కదిలించే వార్త 15 మే




తిరుమలలోభక్తులు అధికారిక టీటీడీ వెబ్‌సైట్ ద్వారానే దర్శనం, వసతి టికెట్లు పొందాలని జిల్లా ఎస్పీ సూచన.తిరుపతి జిల్లా ఎస్పీ శ్రీ ఎల్. సుబ్బరాయుడు,ఆదేశాల మేరకు, టీటీడీ చీఫ్ విజిలెన్స్ అండ్ సెక్యూరిటీ అధికారి మురళీకృష్ణ పర్యవేక్షణలో అమాయక భక్తులను లక్ష్యంగా చేసుకుని "శ్రీవారి దర్శనం టికెట్లు, వసతి గదులు ఏర్పాటు చేస్తాం" అంటూ మోసాలకు పాల్పడుతున్న వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి చర్యలు తీసుకున్నారు.ఈ క్రమంలో శ్రీవారి దర్శనం టికెట్లు ఇప్పిస్తానని భక్తులను నమ్మించి డబ్బులు వసూలు చేసి మోసం చేసిన వ్యక్తిని తిరుమల ×× టౌన్ పోలీసులు అరెస్ట్ చేశారు.దర్యాప్తులో భాగంగా పల్నాడు జిల్లా, పెద్దకూరపాడు మండలం, లింగంగుంట గ్రామానికి చెందిన బొడపాటి నవీన్ చౌదరి (33) అనే వ్యక్తి సోషల్ మీడియా మరియు ఫోన్ కాల్స్ ద్వారా తనను టి.టి.డి ఉద్యోగిగా పరిచయం చేసుకుని, ఎంప్లాయీస్ కోటాలో శ్రీవారి ప్రత్యేక దర్శనం టికెట్లు ఇప్పిస్తానని భక్తులను నమ్మించినట్లు తేలింది.హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ తెలుగు ఎలక్ట్రానిక్ మీడియా సంస్థలో పనిచేస్తున్న సూర్యకళ అనే మహిళను నమ్మించి, ఈ సంవత్సరం మార్చి నెలలో ఆరుగురికి శ్రీవాణి దర్శనం టికెట్లు ఏర్పాటు చేస్తానని చెప్పి పలు దఫాలుగా ఖా× ద్వారా రూ.47,000/- మరియు తిరుమలకు వచ్చిన అనంతరం మరో రూ.18,000/- నగదు తీసుకుని మొత్తం రూ.65,000/- స్వీకరించి, ఎటువంటి దర్శనం టికెట్లు ఏర్పాటు చేయకుండా మోసం చేసినట్లు విచారణలో వెల్లడైంది.బాధితురాలి ఫిర్యాదు మేరకు తిరుమల ×× టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టగా, ప్రత్యేక బృందం పల్నాడు జిల్లాలో నిందితుడిని గుర్తించి అదుపులోకి తీసుకుంది. విచారణలో నిందితుడు తన నేరాన్ని ఒప్పుకున్నాడు.నిందితుడి వద్ద నుండి రూ.45,000/- నగదు, ఒక =వఎఅ కంపెనీ వైట్ కలర్ మొబైల్ ఫోన్ మరియు రెండు బ్యాంక్ పాస్‌బుక్కులు స్వాధీనం చేసుకున్నారు. మొబైల్ ఫోన్‌లోని లావాదేవీలను పరిశీలించగా బాధితుల నుంచి నగదు బదిలీ అయిన వివరాలు నిర్ధారణ అయ్యాయి.అలాగే నిందితుడి బ్యాంకు లావాదేవీలను పరిశీలించగా దాదాపు రూ.10 లక్షలకు పైగా లావాదేవీలు జరిగినట్లు గుర్తించారు. నిందితుడిపై 2021 నుండి 2026 మధ్య గుంటూరు, ప్రకాశం, కృష్ణా జిల్లాలలో నాలుగు చీటింగ్ కేసులు నమోదై విచారణ ఎదుర్కొంటున్నట్లు పోలీసులు వెల్లడించారు.నిందితుడిని గౌరవ న్యాయస్థానం ముందు హాజరుపరచగా, అతని గత నేర చరిత్రను పరిగణనలోకి తీసుకున్న న్యాయస్థానం 15 రోజుల జ్యుడీషియల్ కస్టడీ (రిమాండ్) విధించారు.ముద్దాయి వివరాలు.బొడపాటి నవీన్ చౌదరి,వయస్సు: 33 సంవత్సరాలు, లింగంగుంట గ్రామం, పెద్దకూరపాడు మండలం, పల్నాడు జిల్లా.ఈ సందర్భంగా తిరుపతి జిల్లా ఎస్పీ శ్రీ ఎల్. సుబ్బరాయుడు, మాట్లాడుతూ, "భక్తుల అవసరాలను ఆసరాగా చేసుకుని దర్శనం టికెట్లు, వసతి, ప్రత్యేక ప్రవేశం పేరుతో సోషల్ మీడియా లేదా ఫోన్ కాల్స్ ద్వారా డబ్బులు డిమాండ్ చేసే వారిని నమ్మవద్దు. శ్రీవారి దర్శనం మరియు వసతి టికెట్లు కేవలం అధికారిక టీటీడీ వెబ్‌సైట్ మరియు అనుమతించబడిన కేంద్రాల ద్వారా మాత్రమే పొందాలి. మోసపూరిత ప్రకటనలు, సందేశాల పట్ల అప్రమత్తంగా ఉండి, అనుమానాస్పద వ్యక్తులు లేదా లావాదేవీల గురించి వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని" సూచించారు.

## కడపలో మత సామరస్యాన్ని కాపాడగలిగేది కాంగ్రెస్ పార్టీ మాత్రమే

### - బండి జకరయ్య, కాంగ్రెస్ పార్టీ కడప అసెంబ్లీ కోఆర్డినేటర్

కడప మే 15 కదిలించే వార్త



కడప పట్టణంలోని అల్మాస్పేట్లో మే 9న జరిగిన ఘటనకు టిడిపి, వైఎస్సార్సీపీ, బీజేపీ పార్టీలే బాధ్యత వహించాలని కాంగ్రెస్ పార్టీ కడప అసెంబ్లీ కోఆర్డినేటర్ బండి జకరయ్య ఆరోపించారు. పోలీసు శాఖ కోర్టుకు సమర్పించిన రిమాండ్ రిపోర్టులలోనే ఈ విషయాలు స్పష్టంగా వెలుగుచూశాయని శుక్రవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి ఒక ప్రకటనలో ఆయన పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ పాలనలో ఇటువంటి మత సామరస్యాన్ని దెబ్బతీసే ఘటనలు ఎన్నడూ చోటుచేసుకోలేదని ఆయన తెలిపారు. అన్ని మతాలు, అన్ని వర్గాల ప్రజలను సమానంగా గౌరవిస్తూ ముందుకు తీసుకెళ్లగలిగిన ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీయేనని అన్నారు. అల్మాస్పేట్ ఘటన జరిగినప్పటి నుండి ఇప్పటివరకు తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే ఆర్. మాధవి రెడ్డి ఆ ప్రాంతాన్ని సందర్శించకపోవడం ప్రజల్లో అనేక అనుమానాలకు తావిస్తోందని ఆయన విమర్శించారు. ప్రజాప్రతినిధిగా బాధ్యత వహించాల్సిన సమయంలో ప్రజల వద్దకు వెళ్లకపోవడం దురదృష్టకరమని పేర్కొన్నారు. కడప మున్సిపల్ కార్యాలయంలో జరిగిన సాధారణ సమావేశంలో టిప్పు సుల్తాన్ సర్కిల్కు సంబంధించిన తీర్మానం నిజంగా ఆమోదించబడిందా లేదా అన్న విషయాన్ని అధికారులు స్పష్టంగా వెల్లడించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజల్లో అపోహలు లేకుండా నిజానిజాలను బయటపెట్టాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు.ప్రస్తుతం ఉన్న అన్ని రాజకీయ పార్టీల అవకాశవాద రాజకీయాలను, అవినీతి ధోరణులను ప్రజలు గమనించాలని బండి జకరయ్య కోరారు. రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి విజయం చేకూర్చి కడప అభివృద్ధికి ప్రజలు తోడ్పడాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# టిడిపి కార్యకర్త నాగరాజు హత్య కేసులో రాఘవరెడ్డి కీలకపాత్రని నిగ్గు తేల్చాలి

### - నాగరాజు కుటుంబానికి న్యాయం చేయాలి

### - అక్కులగారి విజయ్ కుమార్ రెడ్డి

పులివెందుల కదిలించే వార్త మే 15

అంబకపల్లి టిడిపి సిన్సియర్ కార్యకర్త నాగరాజు హత్య కేసులో ఎంపీ అవినాష్ రెడ్డి వ్యక్తిగత కార్యదర్శి రాఘవరెడ్డి కీలకపాత్ర నిగ్గు తేల్చి నాగరాజు కుటుంబానికి న్యాయం చేయాలని తెదేపా కడప జిల్లా తెలుగు యువత కార్యదర్శి విజయ్ కుమార్ రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం ఏర్పాటు చేసినటువంటి విలేకరుల సమావేశంలో తెదేపా నాయకులు విజయ్ కుమార్ రెడ్డి మరియు మెహబూబ్ భాష గత ఐదు సంవత్సరాలుగా పులివెందులలో పోలీసుల పనితీరును ప్రశ్నించే ప్రయత్నం చేస్తూ తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రాకముందు, వైకాపా హయాంలో పోలీసులు సామాన్య కార్యకర్తల నుంచి పెద్ద నాయకుల వరకు అందరినీ ఇబ్బందులకు గురి చేశారని సోషల్ మీడియాలో పోస్టులు పెట్టినందుకు లేదా ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపినందుకు అక్రమ కేసులు పెట్టి వేధించారని, ?2020లో బీసీలకు జరుగుతున్న అన్యాయంపై ఒక పోస్ట్ పెట్టినప్పుడు, అప్పటి ఎస్సై గోపీనాథ్ రెడ్డి మరియు భాస్కర్ రెడ్డిలు నన్ను తీవ్రంగా కొట్టి, మానసిక వేదనకు గురిచేశారని, ఒక చిన్న కౌన్సెలింగ్ ఇచ్చి పంపాల్సిన విషయాన్ని పెద్ద నేరంగా చిత్రించి నన్ను రిమాండ్‌కు పంపారని ఆ సమయంలో వైకాపా నాయకులు అధికారులు వెనుక ఉండి మమ్మల్ని హింసించారని,?అలాగే రైల్వే ఉద్యోగాల పేరుతో మోసపోయిన బాధితులకు న్యాయం చేయాలని కోరినందుకు నాపై కిడ్నాప్ కేసు పెట్టి 40 రోజులు జైల్లో నిర్బంధించారని, అవినాష్ రెడ్డి పీఏల ఒత్తిడితో అధికారులు ఈ అక్రమాలకు పాల్పడ్డారని, పులివెందులలో మహబూబ్ బాషా లాంటి సామాన్యుల స్థలాలను కూడా నకిలీ పత్రాలతో ఆక్రమించుకున్నారని, బాధితులు ఎస్పీకి లేదా కోర్టుకు వెళ్లినా సరైన న్యాయం జరగలేదని, ?రాఘవ రెడ్డి అనే వ్యక్తి అనేక అక్రమాలకు పాల్పడ్డారని వాటిలో భాగంగానే



అంబకపల్లి నాగరాజు హత్య కేసులో ఆయన ప్రమేయం ఉన్నా అధికార బలంతో బయటపడ్డారని ఇప్పుడు కూడా అమాయకులైన కార్యకర్తలపై దాడులు చేయిస్తూ, పోలీసు స్టేషన్లలో కూర్చుని అధికారులను ప్రభావితం చేస్తున్నారని ఇలాంటి వ్యక్తులకు పోలీసు స్టేషన్లలో గౌరవం దక్కడం బాధాకరమని, ?మా నాయకులు చంద్రబాబు నాయుడు, లోకేష్ మరియు రవీంద్రనాథ్ రెడ్డి ఫ్లెక్సీలను చింపిన వారిపై కేసులు పెట్టినా పోలీసులు స్పందించడం లేదని, గత ప్రభుత్వంలో మేము పడిన బాధలు వర్ణనాతీతమని ఇకనైనా పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరించి రాఘవ రెడ్డి అక్రమాలపై మళ్ళీ విచారణ జరిపి బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం పులివెందులలో శాంతిభద్రతలు మెరుగుపడటం సంతోషకరం కానీ అక్రమాలకు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించకూడదన్నది మా అభిమతం అని తెలియజేశారు.

# గండి క్షేత్రంలో పనిచేయని దేవాదాయ శాఖ ఉత్తర్వులు.

గండి కదిలించే వార్త మే 15

కడప జిల్లా చక్రాయపేట మండలం మారెళ్ళమడక గ్రామం లో వెలిసిన గండి వీరాంజనేయ స్వామి సన్నిధిలో హారతి పళ్లెం లో భక్తులు వేసిన కానుకలు హుండీలో వేయాలని డిప్యూటీ కమిషనర్ పట్టెం గురు ప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు.కానీ అక్కడ ఆదేశాలు బుట్ట దాఖలు అయ్యాయని చెప్పవచ్చు ముఖ్యంగా డబ్బులు హుండీలో పడేలా గండి దేవస్థానం ఆలయ ఇన్స్పెక్టర్ రవి చంద్రారెడ్డి, సీనియర్ అసిస్టెంట్ జయచంద్రారెడ్డి లను హారతి పళ్లెం వద్ద డ్యూటీలు వేసి డబ్బులు హుండీలో పడేలా చేయాలని ఆదేశించారు, అయినా కూడా ఆలయ ప్రధాన వ్యక్తి ఎవరిని లెక్కపెట్టలేదు నేనింతే ఎవడి మాట వినను డబ్బు తీసుకునేదే హుండీలో వేయించేది లేదు అంటూ తన పని తాను చే సుకుబోతున్నాడు. డిప్యూటీ కమిషనర్ ఆదేశాల మేరకు అక్కడ నియమించబడ్డ ఇన్స్పెక్టర్ సీనియర్ అసిస్టెంట్లను కూడా ఆయన లెక్కపెట్టలేదు వారిపై తిట్ల వర్షం కురిపిస్తూ శాపనార్థాలు పెడుతూ ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండి అని రుబాబు చేస్తున్నాడు. దీంతో తమ ఉద్యోగాలకు ఎక్కడ ముప్పు వస్తుందో నాకు భయపడి సీనియర్ అసిస్టెంట్ నాకు ఈ విధుల నుంచి తప్పించండి నేను హారతిప్పలను వద్ద ఉండలేను కుయోమురో అంటూ డిప్యూటీ కమిషనర్ కు మొరపెట్టుకున్నాడు దీంతో డిప్యూటీ కమిషనర్ ఆయన విముక్తి చేసి మరో వ్యక్తికి ఆ బాధ్యతను అప్పగించారు.అయినప్పటికీ. ప్రధాన వ్యక్తి శాపనార్థాలు పెట్టడంభయభ్రాంతులకు గురి చేయడం ఎక్కువైందని చర్చించుకుంటున్నారు. ఆలయ సిబ్బంది పరిస్థితి అలా ఉంది అంటే ఇక ఆలయానికి వచ్చే భక్తుల పరిస్థితి ఏంటో దేవాదాయ ఉప కమిషనర్ పట్టెం గురు ప్రసాద్ కి కనిపించడం లేదేమో .హారతి పళ్లెం వద్ద మరొక సిబ్బందిని ఉంచిన డిప్యూటీ కమిషనర్అయినా లెక్క చేయని ప్రధాన వ్యక్తి నూతన ఆలయంలో అయినా దేవదాయ శాఖ ఉత్తర్వులు అమలయ్యే ఇలా తగు చర్యలు తీసుకోవాలని ఆలయ సిబ్బంది ఫిర్యాదుల పై చర్యలు శూన్యమా అక్కడ సిబ్బంది కే కాకుండా డిప్యూటీ కమిషన్ కూడా భయపడుతున్నాడా లేకభక్తుల మనోభావాలతో చెలగాటమా లేకుంటే అధికారుల కు కూడా ముడుపులు ముట్టాయా అని ప్రజలు చర్చించుకుంటున్నారు. గతంలో ఈవోగా పనిచేసినప్పుడు ఇప్పుడున్నటువంటి డిప్యూటీ కమిషనర్ గురు ప్రసాద్ కు ఆ ప్రధాన వ్యక్తికి కొమ్ము కాస్తున్నారు అని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఆధారాలతో సహా ఆలయ సిబ్బంది ఫిర్యాదు చేసిన



పట్టించుకోకపోవడం మతలబు ఏమిటో స్పష్టంగా అర్థమవుతుంది భగవంతుడిపై భక్తులకు నమ్మకాన్ని కలిగించేలా ప్రవర్తించాల్సిన ఆలయ ప్రధాన వ్యక్తి బాధ్యత వహించాల్సిన అధికారులు కాసుల కోసం కక్కుర్తిలో పడుతున్న తోనే మతమార్పిడులు కూడా జరుగుతున్నాయని భక్తులు చర్చించుకోవడం గమనార్హం

## తిరుచానూరు శ్రీపద్మావతి అమ్మవారి ఆలయశీకు వచ్చు భక్తుల సౌకర్యం తిరుచానూరు రోడ్డు విస్తరణ పనుల నిర్మాణం కొరకు మాస్టర్ ప్లాన్ జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్

తిరుపతి రూరల్ కదిలించే వార్త 15 మే

తిరుపతిలో తిరుచానూరు పద్మావతి అమ్మవారి ఆలయశీకు వచ్చు భక్తుల సౌకర్యం కొరకు రాక పోకలు సజావుగా ఉండేలా ట్రాఫిక్ సమస్య తీర్చుట కొరకు మాస్టర్ ప్లాన్ లో భాగంగా తిరుచానూరు రోడ్డు విస్తరణ, పార్కింగ్ కు సంబంధించిన పనుల పై టీటీడీ జేఈవో వీరబ్రహ్మం, ఎస్పీ సుబ్బరాయుడు, సి వి ఎస్ ఓ మురళి కృష్ణ తో కలిసి తుడా, టిటిడి వారు తయారు చేసిన మాస్టర్ ప్లాన్ ను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సమీక్షించిన జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్.. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. బ్రహ్మోత్సవాలు, సాధారణ రోజుల్లో కూడా తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారిని ఎక్కువ శాతం భక్తులు దర్శించుకుంటారని తెలిపారు. అందులో భాగంగానే తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయశీకు వచ్చు భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా ఉండేందుకు ఆలయ పరిసరాలలో రద్దీని తగ్గించేందుకు భక్తులకు మెరుగైన దర్శన అనుభూతి కలిగించేలా రోడ్డు నిర్మాణశీ, పార్కింగ్ పనులను చేపట్టాలని తెలిపారు. రోడ్డు నిర్మాణం, పార్కింగ్ పనులు చాలా ముఖ్యమైనవి అనీ ప్రణాళిక బద్ధంగా పనులు పూర్తి కావాలన్నారు. టిటిడి జేఈవో, తుడా సిపిఓ రోడ్డు నిర్మాణం, పార్కింగ్ కు సంబంధించి సుదీర్ఘంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మాస్టర్ ప్లాన్ గురించి జిల్లా కలెక్టర్ కు విపులంగా వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ ఇంచార్జీ కమిషనర్ శారదా దేవి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, అడిషనల్ ఎస్పీ రవి మనోహరచారి, తిరుపతి ఆర్డీవో రామ్మోహన్, ఏ డి సర్వేయర్ అరుణ్ కుమార్, సూపర్డెంట్ ఇంజనీర్ శ్యాంసుందర్, ఆర్ అండ్ బి ఎస్ ఈ సుధాకర్ నాయక్, తుడా ఎస్‌ఈ రవీంద్ర, తుడా సి పి ఓ దేవి , టీటీడీ ఇంజనీరింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




# ప్రతిభ గల విద్యార్థులను ప్రోత్సహిస్తూ స్కాలర్షిప్లను పంపిణీ

### - మల్బార్ గోల్డ్ డైమండ్స్

కడప మే 15 కదిలించే వార్త

ప్రపంచంలోని ఐదవ అతి పెద్ద రీటైల్ ఆభరణాల సంస్థ మలబార్ గోల్డ్ డైమండ్స్ ప్రతిభ గల విద్యార్థులను ప్రోత్సహిస్తూ స్కాలర్‌షిప్పులను అందించడాన్ని స్వాగతిస్తున్నామని అతిథులు తెలిపారు. శుక్రవారంకడప నగరం కోటిరెడ్డిసర్కిల్‌లోగల మలబార్ గోల్డ్ డైమండ్స్ షోరూంలో 2026--27 ఆర్థికసంవత్సరానికి మలబార్ సంస్థ 200 కోట్లరూపాయల విలువైన సీఎస్ఆర్ కార్యక్రమాలనుప్రకటించింది, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 2,800 మందివిద్యార్థులకుమొత్తం 2 కోట్ల 52 లక్షల రూపాయలను కేటాయించి విద్యాభివృద్ధికి తమవంతుగా తోడ్పాటు అందించడం సాధారణ విషయం కాదన్నారు.

భారతదేశం అంతటా సామాజిక కార్యక్రమాలకు మద్దతు ఇవ్వడంమలబార్ సంస్థ లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. ఈ నిబద్ధతలోభాగంగా కంపెనీ తన ఆంధ్రప్రదేశ్ స్కాలర్‌షిప్ ప్రోగ్రాంను విజయవాడలో నిర్వ హించడం అభినందించదగిన విషయమన్నారు.


ఇదిలా ఉండగా 2025--26 ఆర్థిక సంవత్సరంలో 33 వేల మంది బాలికలకు స్కాలర్‌షిప్‌లను అందించేందుకు 30 కోట్ల రూపాయలను కేటాయించగా,

కడపజిల్లాకు సంబంధించి 151 మంది విద్యార్థులకు 12 లక్షల 64 వేల రూపాయలు




అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నగర అధ్యక్షులు మన్సూర్ అలీఖాన్, ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సూర్యారావు, లెక్చరర్లు గోవిందరెడ్డి షకీలాబేగం, శ్రీవాణి, మలబార్ సంసథ మార్కెటింగ్ మేనేజర్ షేక్ ఇషాక్‌బాష, కడప స్టోర్ హెడ్ లెసన్ సత్యన్ తదితరులు పాల్గొన్నారు.

# కమల్ అమృత్ వాణి-136



శ్లోకం
పఠనేన వినా జ్ఞానం న సాధ్యం మానవైః క్వచిత్ ।
అభ్యాసేన విభాత్యేవ విద్యా రత్నమివోత్తమమ్ ॥
తాత్పర్యం.
చదువు లేకుండా జ్ఞానం పెరగదు.నిరంతర అభ్యాసమే నైపుణ్యానికి మూలం.విద్య మనిషిని మెరుగుపరుస్తుంది.
అది ఆలోచనా శక్తిని పెంచుతుంది.అభ్యాసం లేకపోతే ప్రతిభ తగ్గిపోతుంది.పఠనం జీవనానికి వెలుగు.
విద్యార్జనే నిజమైన సంపద.
-- కమలేకర్ నాగేశ్వర్ రావు 'కమల్'

## నారా లోకేష్ పర్యటన ప్రతి కార్యకర్తలో స్ఫూర్తి నింపింది

**- అనంత నగరంలో జరిగిన కార్యకర్తల సమావేశం దిగ్విజయమైంది**

**- పర్యటనను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు... ఎమ్మెల్యే దగ్గుపాటి**

**- నారా లోకేష్ నాయకత్వంలో మరింత బలంగా పనిచేస్తామన్న దగ్గుపాటి**



అనంతపురం, కదిలించే వార్త, మే 15 :

తెలుగుదేశం పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ పర్యటన ప్రతి ఒక్క కార్యకర్తలో స్ఫూర్తి నింపిందని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. గురువారం జరిగిన నారా లోకేష్ పర్యటన విజయవంతం కావడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. పర్యటన విజయవంతమైన నేపథ్యంలో తన అభిప్రాయాలను పంచుకున్నారు. నాలుగు రోజులపాటు శ్రమించి ఈ పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లు చేశామని.. ఎక్కడ ఏ చిన్న ఇబ్బంది లేకుండా కార్యక్రమం దిగ్విజయంగా సాగిందన్నారు. ఆర్డిటికి ఎఫ్.సి.ఆర్.ఏ రెన్యువల్ విషయంలో ఆయన స్పందించిన తీరు అమోఘం అన్నారు. ఆయన కృషి వల్లనే ఆర్డిటికి ఎఫ్.సి.ఆర్.ఏ రెన్యువల్ అయిందన్నారు. అనంతపురం నగరంలో పార్టీ శ్రేణులంతా నారా లోకేష్ కు ఘన స్వాగతం పలికారన్నారు. దీని పట్ల ఆయన కూడా చాలా సంతోషం వ్యక్తం చేశారన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి, పత్రికా ప్రతినిధులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కార్యకర్తల సమావేశంలో ఆయన చేసిన ప్రసంగం కూడా ప్రతి ఒక్కరిని చాలా ఆకట్టుకుందన్నారు. ప్రతి కార్యకర్తలు ఒక ధైర్యాన్ని, ఆత్మస్థైర్యాన్ని నింపిందన్నారు. భవిష్యత్తులో మరింత సమర్థవంతంగా పనిచేసేలా స్ఫూర్తినిచ్చారన్నారు. మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో తెలుగుదేశం పార్టీ మరింత బలంగా మారుతుందని... రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాలు విజయం సాధించి చూపిస్తామని ఎమ్మెల్యే దగ్గుపాటి అన్నారు. ఈ కార్యక్రమ విజయంలో నాయకులు, కార్యకర్తలు కృషి ఎంతో కృషి ఉందన్నారు. భద్రత విషయంలో పోలీసు అధికారులకు, సిబ్బందిని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అభినందించారు.

## రోడ్డు భద్రతా ఉల్లంఘనలపై చర్యలు ఫైన్లు విధింపు

**- జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ IPS ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా వాహనాల తనిఖీలు**





అనంతపురం, క్రైమ్, కదిలించే వార్త, మే 15 :

జిల్లా ఎస్పీ శ్రీ జగదీష్ గారు ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా రోడ్డు భద్రతను పెంపొందించే దిశగా పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠినంగా వ్యవహరిస్తూ విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉల్లంఘనదారులపై ముఖ్యంగా హెల్మెట్ లేకుండా ప్రయాణించడం, సీటుబెల్ట్ ధరించకపోవడం, ఓవర్ స్పీడ్, అధికలోడ్ తో వెళ్లే వాహనాలకు, మద్యం సేవించి వాహనం నడపడం వంటి ఉల్లంఘనలకు పాల్పడిన వాహనదారులపై కేసులు నమోదు చేసి ఫైన్లు విధించారు.జిల్లా వ్యాప్తంగా ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించినట్లు గుర్తించి, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకున్నట్లు అధికారులు తెలిపారు.ఈ సందర్భంగా ఆయా పోలీసులు మాట్లాడుతూ.. ."ప్రజల ప్రాణ భద్రతే మా ముఖ్య లక్ష్యం. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను పాటించి, సురక్షితంగా ప్రయాణించాలి. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై ఇలాగే చర్యలు కొనసాగిస్తాం" అని సూచించారు.

## హిందీ ఔనత్యాన్ని చాటిన మంత్రి నారా లోకేష్..

**- కృతజ్ఞతలు తెలిపిన ఎస్. గైబువల్లి**



అనంతపురం, కదిలించే వార్త, మే 15 :

హిందీలో ప్రసంగించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రతిష్టను పెంచిన మంత్రి నారాలోకేష్ కు హిందీ సేవాసదన్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి కేంద్ర ప్రభుత్వ సహకార, భూ విజ్ఞాన మంత్రిత్వ శాఖ హిందీ సలహాదారుడు ఎస్.గైబువల్లి కృతజ్ఞతలు తెలిపారు. శుక్రవారం భారతదేశ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ అయిన అడ్వాన్స్ మీడియమ్ కమ్బాట్ ఎయిర్క్రాఫ్ట్ (ఎ.ఎమ్.సి.ఎ) ప్రారంభోత్సవ సభను సత్యసాయి జిల్లా పుట్టపర్తిలో నిర్వహించారు. ప్రారంభోత్సవ సభలో రాష్ట్ర హెచ్.ఆర్.డి, ఐటి, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యునికేషన్స్ ఆర్టిజె శాఖ మంత్రి నారా లోకేష్ సభను ఉద్దేశిస్తూ ప్రసంగిస్తూ.. వేదిక మీద ఉన్న కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్నాథ్ సింగ్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు వేదిక మీద ఉన్న ఇతర నాయలను దేశ అధికార భాషా హిందీలో ఆహ్వానించిన విధానం, దేశ అధికార భాషా హిందీ మీద ఉండే మక్కువ, గౌరవం వ్యక్త పరచడంతో పాటు కేంద్ర రక్షణ మంత్రి రాజ్నాథ్ సింగ్ మనసు దోచుకోవడం తోపాటు దేశ ప్రజల దృష్టిని ఆకర్షించారని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యువగళం పాదయాత్ర ద్వారా తెలుగు దేశం పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి ముఖ్య పాత్ర వహించిన మంత్రి నారాలోకేష్ కు ప్రభుత్వం ఏర్పాటు చేసిన తరువాత మంత్రి హోదాలో దేశ విదేశాలలో పర్యటించి రాష్ట్రంలో అనేక పెద్దపెద్ద కంపెనీలను, ప్రాజెక్టులను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తేవడంలో సఫలీకృతం అయ్యారని తండ్రికి తగ్గ తనయుడు అనిపించుకోవడమే కాదు.. హిందీలో ప్రసంగించి మల్టీ టాలెంటెడ్ అని నిరూపించుకున్నారని గైబువలి తెలిపారు.

## జనగణన కార్యక్రమమును నిర్దేశించిన సమయంలోపు పూర్తిచేయాలి

**- జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్. గోవిందరావు**



**తిరుపతి కలెక్టరేట్ కదిలించే వార్త 15 మే**

తిరుపతి జిల్లాలోసూళ్లూరుపేట,జనగణన కార్యక్రమాన్ని నిర్దేశిత గడువులోపు సమర్థవంతంగా పూర్తి చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్. గోవిందరావు అధికారులను ఆదేశించారు. జనగణన పురోగతిపై సూళ్లూరుపేట మండలంలో నిర్వహిస్తున్న సెన్సస్ ఎన్యుమరేషన్ కార్యక్రమం పురోగతి మందగించడంతో, ఆర్డీఓ దేవేందర్ రెడ్డితో కలిసి జాయింట్ కలెక్టర్ సూళ్లూరుపేట మండలాన్ని శుక్రవారం సందర్శించి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జనగణన ప్రక్రియ నిర్వహణ, ఎన్యుమరేటర్ల పనితీరు, హెచ్ఎల్బీ (నూదీ)ల వారీగా జరుగుతున్న నమోదును పరిశీలించారు. క్షేత్రస్థాయిలో జరుగుతున్న పనులను సమీక్షించి, పెండింగ్ నమోదులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచనలు చేశారు .అనంతరం సూపర్వైజర్లు, ఎన్యుమరేటర్లతో సమావేశం నిర్వహించి, జనగణన కార్యక్రమాన్ని నిర్దేశిత సమయంలోపు పూర్తి చేసేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజల సహకారంతో ఖచ్చితమైన సమాచార సేకరణ జరగాలని, ప్రతి ఇంటి వివరాలను నిఖార్సుగా నమోదు చేయాలని సూచించారు.జనగణన దేశ ప్రణాళికా అభివృద్ధికి కీలకమైన కార్యక్రమ మని తెలిపారు. సంబంధిత అధికారులు అందరు సమన్వయంతో పనిచేసి ప్రభుత్వం నిరే ్దశించిన లక్ష్యాలను సాధించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, సూపర్వైజర్లు, ఎన్యుమరేటర్లు, సంబంధిత శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

## సైకిల్ పై కార్యక్రమాలకు వెళ్లి స్ఫూర్తి నింపిన అనంతపురం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఆర్టీసీ రీజినల్ చైర్మన్ పూల నాగరాజు, పార్టీ ప్రధాన కార్యదర్శి జి శ్రీధర్ చౌదరి





**అనంతపురం, కదిలించే వార్త, మే 15 :-** పెట్రోల్ డీజిల్ వినియోగం తగ్గించి ఇంధన పొదుపుచేయాలని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపు నిచ్చారు. సీఎం చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మంత్రి నారా లోకేష్ తన కాన్వాయ్ వాహనాలను సంఖ్యను తగ్గించుకొని పొదుపు మంత్రం పాటిస్తున్నారు. అలాగే నేడు ఏపీలో నో వెహికల్ డే – కేబినెట్ నిర్ణయంతో ప్రతి శుక్రవారం అమలు నేపథ్యంలో సీఎం చంద్రబాబుని మంత్రి నారా లోకేష్ ని ఆదర్శంగా తీసుకున్న అనంతపురం పార్లమెంట్ పార్టీ అధ్యక్షులు పూల నాగరాజు ఈరోజు తన వాహనాన్ని పక్కనపెట్టి సైకిల్ పై ప్రభుత్వ ఆసుపత్రి వరకు వెళ్లి ఆసుపత్రి సూపరింటెండెంట్ తో ఆసుపత్రిలో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అధ్యక్షులు పూల నాగరాజు, ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి వారితో పాటు మాజీ రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ రాయల మురళి జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు కృష్ణ కుమార్ ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి సాకే వీరాంజనేయులు మైనార్టీ నాయకులు నౌషద్ తదితరులు సైకిల్ మీద వెళ్లి ఆసుపత్రి సూపరింటెండెంట్ ని అడిగి పలు విషయాలు చర్చించి తెలుసుకున్నారు.

## పీవీకేకే ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో ఘనంగా ICCAT--2026 అంతర్జాతీయ సదస్సు




**అనంతపురం, కదిలించే వార్త, విద్య, మే 15:**

పీవీకేకే ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, అనంతపురంలో "1st International Conference on Computational Algorithms and Communication Techniques in Engineering Applications (ICCAT--2026)" పేరుతో రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు మే 15 మరియు 16 తేదీలలో ఘనంగా నిర్వహించబడింది. కంప్యూటింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, కమ్యూనికేషన్ టెక్నాలజీలు మరియు ఇంజనీరింగ్ అనువర్తనాల రంగాల్లో పరిశోధన, ఆవిష్కరణలు మరియు సాంకేతిక పరిజ్ఞాన మార్పిడిని ప్రోత్సహించే లక్ష్యంతో ఈ సదస్సును నిర్వహించారు. దేశ విదేశాల నుండి పరిశోధకులు, అధ్యాపకులు, పరిశ్రమ నిపుణులు మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.సదస్సు ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏపీపీఎస్సీ చైర్మన్ ప్రొఫెసర్ సి. శశిధర్ మాట్లాడుతూ, ప్రస్తుత సాంకేతిక యుగంలో పరిశోధన, సృజనాత్మక ఆలోచనలు మరియు అంతరశాఖల సమన్వయం అత్యంత అవసరమని తెలిపారు.శ్రీ బాలాజీ ఎడ్యుకేషనల్ సొసైటీ వ్యవస్థాపక కార్యదర్శి డా. పల్లె రఘునాథ రెడ్డి, చైర్మన్ డా. పల్లె కిషోర్, డైరెక్టర్ ఒ ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి, స్పెషల్ ఆఫీసర్ ప్రొఫెసర్ టి. శ్రీనివాస రెడ్డి సదస్సు విజయవంతంగా నిర్వహించిన నిర్వాహక కమిటీని అభినందించారు.కళాశాల ప్రిన్సిపాల్ డా. బండి రమేష్ బాబు మాట్లాడుతూ, ఈ అంతర్జాతీయ సదస్సు పరిశోధకులు మరియు విద్యార్థులకు తమ ఆవిష్కరణలను ప్రదర్శించేందుకు మరియు నిపుణులతో జ్ఞానాన్ని పంచుకునేందుకు మంచి వేదికగా నిలిచిందన్నారు.డీన్ (అకాడెమిక్స్) డా. వై. సంతోష్ కుమార్ రెడ్డి, మేనేజ్మెంట్ రిప్రజెంటేటివ్ శ్రీ కె. శ్రీకాంత్ రెడ్డి మరియు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డా. కె. మనోహర్ రెడ్డి సదస్సు విజయవంతానికి తమ సహకారం అందించారని నిర్వాహకులు తెలిపారు.సదస్సులో జాతీయ మరియు అంతర్జాతీయ స్థాయి నిపుణుల కీలక ప్రసంగాలు, సాంకేతిక పత్రాల ప్రదర్శనలు, వివిధ సాంకేతిక అంశాలపై సమాంతర సెషన్లు నిర్వహించబడ్డాయి. ముఖ్యంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్, ఐఓటీ, సిగ్నల్ ప్రాసెసింగ్, సైబర్ ఫిజికల్ సిస్టమ్స్, ఎంబెడెడ్ సిస్టమ్స్ మరియు ఇండస్ట్రీ 4.0 అంశాలపై చర్చలు జరిగాయి.సదస్సు కన్వీనర్ డా. జి. శ్రీనివాసన్ గారు, కో-కన్వీనర్ డా. ఎం. మల్లికార్జునరావు గారు పాల్గొన్న అతిథులు, కీలక వక్తలు, సెషన్ చైర్మన్లు, అధ్యాపకులు, విద్యార్థి వాలంటీర్లు మరియు నిర్వాహక కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

## డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యం...విద్యార్థులకు దిశానిర్దేశం

**--అనంతపురం ఈగల్ విభాగం.**

**- కార్యక్రమం : మాదకద్రవ్యాల వినియోగం- అనర్థాలుపై అవగాహన సదస్సు**

**- వేదిక : అనంతలక్ష్మి ఇంజినీరింగ్ కళాశాల, ఇటుకలపల్లి, అనంతపురం జిల్లా.**

**- ముఖ్య అతిథి : అనంతపురం ఈగల్ విభాగం**







**అనంతపురం, క్రైమ్, కదిలించే వార్త, మే 15 :**

ముఖ్యాంశాలు : డ్రగ్స్ వల్ల కలిగే శారీరక, మానసిక మరియు ఆర్థిక నష్టాలపై అవగాహన. NDPS Act -- 1985 చట్టం మరియు దాని కింద పడే కఠిన శిక్షల వివరణ.నిజ జీవిత సంఘటనల (ఝుంవ హ్బంఅవం) ద్వారా యువతకు హెచ్చరిక.డ్రగ్స్ సమాచారం కోసం టోల్ ఫ్రీ నంబర్ 1972 వినియోగంపై అవగాహన.ముఖ్య గమనిక :"డ్రగ్స్ అనేవి కేవలం వ్యక్తిని మాత్రమే కాదు, ఒక కుటుంబాన్ని, తద్వారా దేశ భవిష్యత్తును చిన్నాభిన్నం చేస్తాయి. 1972 హెల్ప్లైన్ నంబర్ను ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలి."పాల్గొన్న ప్రముఖులులి :హనుమంతు, ఎస్సై, ఈగల్ విభాగం అనంతపురంకె. శ్రీనివాసులు (కళాశాల ప్రిన్సిపల్)రామాంజనేయులు (అడ్మినిస్ట్రేషన్ విభాగం)మనోహర్ (టీమ్ కోఆర్డినేటర్) ఈగల్ బృందం సిబ్బంది, విద్యార్థులు.

# స్వర్ణ వార్డులను సందర్శించిన నగర కమిషనర్ జస్వంత రావు



**అనంతపురం, కార్పొరేషన్, కదిలించే వార్త, మే 15 :**

మధ్యాహ్నం నగర కమిషనర్ జస్వంత రావు నగరంలోని శారదా నగర్–02, గౌరవ గార్డెన్ మరియు ఇందిరానగర్ స్వర్ణ వార్డులను ఆకస్మికంగా సందర్శిండమైనది. స్వర్ణ వార్డు కార్యదర్శిల హాజరు పట్టిక, రికార్డులను పరిశీలించడమైనది మరియు ప్రజలకు అందిస్తున్న పౌర సేవలు, స్వర్ణ వార్డు సర్వేల తదితర అంశాలపై సంబంధిత స్వర్ణవార్డు సెక్రటరీస్ తో సమీక్షించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, ఆదర్శవంతమైన స్వర్ణ వార్డులుగా తీర్చిదిద్దేందుకు ప్రతి సెక్రటరీ బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పారిశుద్ధ్య నిర్వహణను ప్రతిరోజూ సమర్థవంతంగా చేపట్టాలని ఆదేశించారు. ముఖ్యంగా డ్రైనేజీలు, రహదారుల పరిశుభ్రత, చెత్త తరలింపు వంటి అంశాలలో నిర్లక్ష్యం ఉండకూడదని సంబంధిత శానిటేషన్ సెక్రటరీలకు ఆదేశించారు.అలాగే ప్రస్తుతం జరుగుతున్న గృహ గణన కార్యక్రమం (జనగణన--2027లో భాగంగా) అత్యంత ప్రాముఖ్యత కలిగిన ప్రభుత్వ కార్యక్రమమని పేర్కొంటూ, ప్రతి ఇంటిని సందర్శించి ఖచ్చితమైన వివరాలను నమోదు చేయాలని సెక్రటరీలకు సూచించారు. గణన ప్రక్రియను నిర్ణీత గడువులోపు పూర్తి చేయడానికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించుకొని పనిచేయాలని ఆదేశించారు.తరువాత స్వచ్ఛ సర్వేక్షణ్--2026లో నగరానికి మంచి ర్యాంకు సాధించేందుకు ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని కమిషనర్ తెలిపారు. ప్రజల నుండి ఫీడ్‌బ్యాక్ నమోదు చేయించే విషయంలో ప్రత్యేక దృష్టి పెట్టాలని కమిషనర్ ఆదేశించారు.

# ప్రజల భాగస్వామ్యంతోనే డెంగ్యూ వ్యాధి నివారణ

**- ఇన్చార్జి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీనివాసరెడ్డి**




**అనంతపురం, వైద్యం, కదిలించే వార్త, మే 15 :**

జాతీయ డెంగ్యూ దినోత్సవం మే 16, 2026 సందర్భాన్ని పురస్కరించుకొని ఈరోజు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలోని తన చాంబర్ నందు ఇన్చార్జి జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ శ్రీనివాసరెడ్డి డెంగ్యూ దినోత్సవం బ్యానర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరి సహకారంతోనే డెంగ్యూ వ్యాధి నియంత్రణ సాధ్యమవుతుందని అందుకు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, ఆశా కార్యకర్తలు ప్రజలకు డెంగ్యూ వ్యాధి పట్ల అవగాహన కల్పించి వారి భాగస్వామ్యంతో డెంగు నియంత్రణకు కృషి చేయాలని తెలియజేశారు. జిల్లా మలేరియా అధికారి డి. ఓబులు మాట్లాడుతూ ఈ సంవత్సరం డెంగ్యూ నివారణలో ముఖ్య అంశము చెక్,క్లీన్, కవర్ అనగా నీటిలోని లార్వాలను పరిశీలించండి, పరిశుభ్రం చేయండి, మూతలు ఉంచండి అనే ఇతివృత్తంతో ప్రజలను జాగ్రత్త చేసి వారికి మంచి అవగాహన కల్పించి దోమ లార్వాలను నివారించడం ద్వారా డెంగ్యూ వ్యాధిని అరికట్టాలని సూచించారు. వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది పంచాయతీరాజ్ మరియు మునిసిపల్ శాఖలతో మమేకమై ప్రజలలో డెంగ్యూ వ్యాధి పట్ల విస్తృతమైన ప్రచారము,అవగాహన కల్పించాలని తెలియజేశారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో డెంగ్యూ వ్యాధి నివారణ గురించి సభలు,సమావేశాలు, ర్యాలీలు నిర్వహించి అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయ పరిపాలనాధికారి గిరిజా మనోహర్, జిల్లా మాస్ మీడియా అధికారి నాగరాజు, డిప్యూటీ ఎక్స్టెన్షన్ ఒ మీడియా అధికారి లక్ష్మీనారాయణ, తరిమెల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ శంకర్ నాయక్,మలేరియా సబ్ యూనిట్ అధికారి కే. మద్దయ్య, అబ్దుల్ మునాఫ్, ఆరోగ్య విస్తరణ అధికారులు రవీంద్రనాథ్ రెడ్డి,రమణ, మలేరియా విభాగం సూపర్వైజర్లు నూర్ భాషా, శ్రీధర్ మూర్తి,రాఘవేంద్ర రెడ్డి, లోకేశ్వర్ రెడ్డి, మధుసూదన్ మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# డిజిటల్ డోర్ నెంబర్ నమోదు పై శిక్షణ కార్యక్రమం





అనంతపురం, కార్పొరేషన్, కదిలించే వార్త, మే 15 :

అనంతపురం నగరిపాలక సంస్థ కమిషనర్, నగరపాలక సంస్థలోని కొత్త మీటింగ్ హాల్ నందు తేదీ 15-05-2026 న స్వర్ణ వార్డు అడ్మినిస్ట్రేటివ్, ప్లానింగ్ మరియు అమెనిటీస్ సెక్రటరీలకు డిజిటల్ డోర్ నెంబర్ల నమోదు పై శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. డిజిటల్ డోర్ నెంబర్లు ఏ విధంగా నమోదు చేయాలి మరియు దాని వలన కలిగే ప్రయోజనాలు గురించి ఈ శిక్షణ కార్యక్రమానికి హాజరైన స్వర్ణ వార్డు కార్యదర్శులకు కమిషనర్, ఓంకార్, టిపిఓ (×/ఎ) వివరించడం జరిగినది. ఈ శిక్షణ కార్యక్రమానికి టిపిఓ (×/ఎ) ఓంకార్ మరియు టౌన్ ప్లానింగ్ విభాగం నుంచి సూపరిండెంట్ నాగరాజు, మురళి (+1) హాజరు కావడం జరిగినది.

# శనీశ్వర స్వామి ఆశీస్సులు అందరూ పొందాలి

**- ఆళ్లగడ్డ రాము వీ ఏశీఏ ఆలయ ధర్మకర్త శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవస్థానం**




అనంతపురం, కదిలించే వార్త, మే 15 :

రేపు జరగబోయే ఈ మహా కార్యక్రమంలో కుటుంబ సమేతంగా పాల్గొని ఆ శనీశ్వర స్వామి ఆశీస్సులు పొంది సుఖశాంతులు కలగాలని కోరుకుంటూ మీ ఆళ్లగడ్డ రాము వీ ఏశీఏ ఆలయ ధర్మకర్త శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవస్థానం శ్రీనివాస్ నగర్ అనంతపూర్ జవశ్రీశ్రీ 9849413713

# ఘనంగా జరిగిన శుక్రవారం శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి ఒడి బియ్యం కార్యక్రమం

**- సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో 54 శుక్రవారాలు జరగనున్న ఒడిబియ్యం కార్యక్రమం తొమిదవ వారం శ్రీ రాజరాజేశ్వరి దేవాలయంలో అమ్మవారికి ఘనంగా జరిగింది**














**అనంతపురం, కదిలించే వార్త, మే 15 :**

పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొని లలితా సహస్రనామ పారాయణం నిమ్మకాయ , దీపాలతో పూజ ఖడ్గమాల , మణిదీప వర్ణన, కనకదార శోత్రంమొదలగు పూజలు నిర్వహించారు. అనంతరం చతుర్దశి మీ పురస్కరించుకొని శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారికి ఒడి బియ్యం పెట్టినారు.ఒడి బియ్యం జరగని ఒకరికి , సాయి ట్రస్ట్ మహిళలకు ఓడి బియ్యం కార్యక్రమం నిర్వహించారు54 వారాలకు ఆర్థిక సహాయాన్ని శ్రీమతి రుక్మిణి సాయి ట్రస్ట్ అధ్యక్షుడు విజయ సాయికుమార్ మాతృమూర్తి ఆర్థిక సాయం అందిస్తున్నారు.ఆలయ నిర్వాకులు శాశ్వత ధర్మకర్త ఎం.రామకృష్ణ అర్చకులు జనార్దన్ స్వామి అమ్మ వారి కార్యక్రమాన్ని శాస్త్రోతంగా నిర్వహించినారనీ సాయి ట్రస్ట్ అధ్యక్షుడు విజయ సాయికుమార్ తెలిపారు.ఈ కార్యక్రమంలో సేవకర్త రుక్మిణి ,సాయి ట్రస్ట్ బృందంరాఘవేంద్ర, కే వి ఎస్ ప్రకాష్ , ఏ వి ఎస్ రాధిక భువన ,పల్లవి అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# పేదల సొంతింటి కలలకు శ్రీకారం... ధర్మవరంలో పిఎంఏవై గృహాలు ప్రారంభించిన మంత్రి సత్య కుమార్ యాదవ్

**- ధర్మవరంలో పేద కుటుంబాలకు గృహాల ఆనందం... మంత్రి సత్య కుమార్ యాదవ్ చేతుల మీదుగా ప్రారంభోత్సవం**

**- ధర్మవరంలో 7 వేల గృహాలు పూర్తి... లబ్ధిదారులకు గృహ పత్రాలు అందజేసిన మంత్రి సత్య కుమార్ యాదవ్**

**- పేదల ఆత్మగౌరవానికి చిరునామాగా పిఎంఏవై గృహాలు -- మంత్రి సత్యకుమార్ యాదవ్**

**- పేదవాడి ఇంటి కల నెరవేర్చడం మా ఎన్డీఏ ప్రభుత్వ బాధ్యత -- మంత్రి సత్యకుమార్ యాదవ్**

**- ధర్మవరంలో ప్రతి పేద కుటుంబానికి సొంతింటి లక్ష్యంతో ముందుకు సాగుతున్నాం -- మంత్రి సత్యకుమార్ యాదవ్**

**- మోదీ సంకల్పం... పేదవాడికి గౌరవప్రదమైన జీవనం -- మంత్రి సత్యకుమార్ యాదవ్**

**- పేదల సంక్షేమమే ప్రధాని మోదీ పాలనకు అసలైన గుర్తింపు -- మంత్రి సత్యకుమార్ యాదవ్**

**- పేదల ఆశలను ఇటుకలుగా మార్చి గృహాలు నిర్మిస్తున్నాం -- మంత్రి సత్యకుమార్ యాదవ్**

**- ధర్మవరాన్ని అభివృద్ధి, సంక్షేమానికి ఆదర్శంగా తీర్చిదిద్దుతున్నాం -- మంత్రి సత్యకుమార్ యాదవ్**

**- ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తూ ముందుకు వెళ్తున్నాం -- మంత్రి సత్యకుమార్ యాదవ్**

**- గృహం, ఆరోగ్యం, ఆర్థిక భరోసా... ప్రతి కుటుంబానికి అండగా ఎన్డీఏ ప్రభుత్వం -- మంత్రి సత్యకుమార్ యాదవ్**

**- ధర్మవరంలో 15 వేలకుపైగా గృహాల నిర్మాణంతో కొత్త చరిత్ర సృష్టిస్తున్నాం -- మంత్రి సత్యకుమార్ యాదవ్**

**- కేవలం మాటలు కాదు... పనులతో ప్రజల విశ్వాసాన్ని నిలబెడుతున్నాం -- మంత్రి సత్యకుమార్ యాదవ్**

**- పేదల కష్టాలు తెలిసిన ప్రభుత్వమే నిజమైన ప్రజా ప్రభుత్వం -- మంత్రి సత్యకుమార్ యాదవ్**

**- పీఎం సూర్యఘర్ పథకంతో పేద కుటుంబాలకు కరెంటు బిల్లుల భారం తగ్గుతుంది -- మంత్రి సత్యకుమార్ యాదవ్**

**- ప్రజల సమస్యల పరిష్కారమే మా ప్రభుత్వ ప్రధాన అజెండా -- మంత్రి సత్యకుమార్ యాదవ్**

**ధర్మవరం, కదిలించే వార్త, మే 15:--** పేద కుటుంబాల గృహ కలలను సాకారం చేస్తూ, ప్రతి నిరుపేద కుటుంబానికి సొంతింటి ఆనందాన్ని అందించాలన్న కేంద్ర--రాష్ట్ర ప్రభుత్వాల సంకల్పానికి మరో నిలువెత్తు నిదర్శనంగా ధర్మవరం పట్టణంలో ప్రధానమంత్రి ఆవాస్ యోజన (గ్రామీణ్) కింద నిర్మించబడిన నూతన గృహాల ప్రారంభోత్సవ కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించబడింది. ధర్మవరం పట్టణంలోని సీఎన్‌బీ ఫంక్షన్ హాల్ సమీపంలోని శివాలయం వద్ద ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖామాత్యులు, ధర్మవరం శాసనసభ్యులు సత్య కుమార్ యాదవ్ పాల్గొని, బెనిఫిషరీ లెడ్ కన్స్ట్రక్షన్ (దీూజ) విధానంలో నిర్మించబడిన గృహాలను ప్రారంభించి లబ్ధిదారులకు గృహ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ... దేశంలో ప్రతి పేద కుటుంబానికి సురక్షితమైన నివాసం కల్పించాలనే మహత్తర లక్ష్యంతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రధానమంత్రి ఆవాస్ యోజన ను ప్రవేశపెట్టారని తెలిపారు. ఒక పేదవాడు కూడా ఇల్లు లేకుండా ఉండకూడదు అనే ఆలోచనతో కోట్లాది కుటుంబాలకు గృహాలను అందిస్తూ కేంద్ర ప్రభుత్వం సామాజిక న్యాయానికి కొత్త నిర్వచనం ఇచ్చిందన్నారు. ధర్మవరం నియోజకవర్గంలో మొత్తం 15,114 గృహాల నిర్మాణ ప్రక్రియ కొనసాగుతుండగా, ఇప్పటికే సుమారు 7 వేల ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేసినట్లు మంత్రి వెల్లడించారు. గతేడాది భూమిపూజ చేసిన హరినాథ్ గృహం కేవలం ఏడు నెల్లోనే పూర్తవడం ఆనందదాయకమని, ఇది ఇతర లబ్ధిదారులకు కూడా ఆదర్శంగా నిలవాలని అన్నారు. మిగిలిన లబ్ధిదారులు కూడా గృహ నిర్మాణాలను వేగవంతం చేస్తే ప్రభుత్వం నుండి నిధుల విడుదలలో ఎలాంటి



ఇబ్బందులు ఉండవని స్పష్టం చేశారు. ఇంటి కల నెరవేర్చడమే కాకుండా, ప్రజల జీవన వ్యయాన్ని తగ్గించే దిశగా కూడా కేంద్ర ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందని మంత్రి పేర్కొన్నారు. పీఎం సూర్యఘర్ పథకం ద్వారా ఇంటి పైభాగంలో సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేసుకుంటే విద్యుత్ బిల్లుల భారాన్ని పూర్తిగా తగ్గించుకోవచ్చని తెలిపారు. ఈ పథకం కింద కేంద్ర ప్రభుత్వం ?78 వేల వరకు సబ్సిడీ అందిస్తోందని, అదనంగా రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు ప్రత్యేక సహాయం అందిస్తోందని వివరించారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చేందుకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని మంత్రి పేర్కొన్నారు. ధర్మవరాన్ని రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని, ఒకవైపు గృహాలు నిర్మిస్తూ మరోవైపు ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం అనేక కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. దీనిలో భాగంగా ఈరోజు 49 మంది లబ్ధిదారులకు మొత్తం ?23.44 లక్షల విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి (జవీ=ఖీ) చెక్కులను పంపిణీ చేసినట్లు తెలిపారు. గత 23 నెలల కాలంలో మొత్తం 891 మంది బాధితులకు సుమారు ?9.15 కోట్ల ఆర్థిక సాయం అందించడం జరిగిందన్నారు. ప్రజల కష్టకాలంలో ప్రభుత్వం అండగా నిలవడం తమ





బాధ్యతగా భావిస్తున్నామని పేర్కొన్నారు. పేదలకు సొంతింటి సంతోషం, అవసరమైన సమయంలో వైద్య సహాయం, అభివృద్ధి--సంక్షేమం రెండింటినీ సమన్వయం చేస్తూ ధర్మవరాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని మంత్రి సత్య కుమార్ యాదవ్ స్పష్టం చేశారు.


# ప్రజల మధ్యే మంత్రి సత్యకుమార్ యాదవ్... సెలూన్ షాప్ నుంచి పశువుల పాక వరకు ఆత్మీయ పర్యటన

- సామాన్యుడిలా వీధుల్లో మంత్రి సత్యకుమార్ యాదవ్ సందడి
- బజ్జీల కొట్టు వద్ద సరదా ముచ్చట్లు... యువతతో ఆత్మీయ సంభాషణలు
- ప్రజల మనసులు గెలుచుకున్న మంత్రి సత్యకుమార్ యాదవ్ సరళ జీవనం
- అధికార హోదా కంటే ప్రజల ఆప్యాయతే ముఖ్యం... మంత్రి సత్యకుమార్ యాదవ్
- పచ్చిగడ్డి వేసి మూగజీవాలపై ప్రేమ చాటిన మంత్రి సత్యకుమార్ యాదవ్
- సాధారణ జీవన శైలితో మరోసారి ఆకట్టుకున్న మంత్రి సత్యకుమార్ యాదవ్
















**ధర్మవరం, కదిలించే వార్త, మే 15:--** ధర్మవరం నియోజకవర్గ ప్రజలతో ఎల్లప్పుడూ ఆత్మీయ అనుబంధాన్ని కొనసాగిస్తున్న రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖామంత్రి మరియు ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్, మరోసారి తన సరళ స్వభావాన్ని చాటిచెప్పారు. అధికారిక కార్యక్రమాల నడుమ కూడా సాధారణ ప్రజల మధ్యకు వెళ్లి వారి జీవన విధానాన్ని దగ్గరగా తెలుసుకుంటూ, ప్రజలతో మమేకమయ్యారు. ఈ సందర్భంగా పల్లవి థియేటర్ ప్రాంతం, జామియా మసీదు పరిసరాలు, 10వ వార్డు మరియు 11వ వార్డుల్లో పర్యటించిన మంత్రి సత్యకుమార్ యాదవ్ ముందుగా స్థానిక సెలూన్ షాప్‌ను సందర్శించి అక్కడి నిర్వాహకులతో ఆత్మీయంగా మాట్లాడారు. వారి ఉపాధి పరిస్థితులు, రోజువారీ జీవనం గురించి తెలుసుకుని ధైర్యం చెప్పారు. అనంతరం సమీపంలోని బజ్జీల కొట్టు వద్దకు వెళ్లి అక్కడి వ్యాపారితో సరదాగా ముచ్చటిస్తూ బజ్జీలు రుచి చూశారు. మంత్రి సరళత, సామాన్య ప్రజలతో కలిసిపోయే తీరు అక్కడి వారిని ఆకట్టుకుంది. అదే ప్రాంతంలో ఉన్న పశువుల పాకను సందర్శించిన మంత్రి, ఆవులకు స్వయంగా పచ్చిగడ్డి మరియు దాణా వేసి మానవత్వాన్ని చాటిచెప్పారు. మూగజీవాల పట్ల ప్రేమాభిమానాలు కలిగి ఉండాలని సూచిస్తూ, పశుసంవర్ధక రంగం గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ఎంత ముఖ్యమో వివరించారు. అనంతరం ఆ ప్రాంత వీధుల్లో యువతీ యువకులతో మంత్రి ప్రత్యేకంగా ముచ్చటించారు. వారి చదువులు, ఉద్యోగ అవకాశాలు, భవిష్యత్ లక్ష్యాల గురించి తెలుసుకుంటూ ప్రోత్సహించారు. యువత సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని, కష్టపడి ముందుకు సాగితే అవకాశాలు తప్పకుండా వస్తాయని ఉత్సాహపరిచారు. మంత్రి సత్యకుమార్ యాదవ్ ఈ సాధారణ జీవన శైలి, ప్రజల మధ్య కలిసిపోయే స్వభావం, ప్రతి వర్గంతో ఆత్మీయంగా మెలగడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ప్రజల సమస్యలను కార్యాలయాల్లో కాకుండా నేరుగా వారి మధ్యకు వెళ్లి తెలుసుకోవడం నిజమైన ప్రజానాయకుడి లక్షణమని పలువురు అభిప్రాయపడ్డారు.

# రక్షణ రంగంలో రాయలసీమకు గర్వకారణం.. పుట్టపర్తిలో ఘావీజూ ప్రాజెక్టుకు శంకుస్థాపన


- దేశ భద్రతకు పుట్టపర్తి కొత్త చిరునామా.. బ్రహ్మనపల్లిలో భారీ డిఫెన్స్ ప్రాజెక్ట్ ప్రారంభం
- 15,800 కోట్ల డిఫెన్స్ ప్రాజెక్టుతో పుట్టపర్తి జాతీయ స్థాయిలో మరో మైలురాయి
- ధర్మవరం పట్టు గొప్పతనాన్ని జాతీయ వేదికపై చాటిన మంత్రి సత్యకుమార్ యాదవ్
- రాయలసీమ గడ్డపై దేశ రక్షణ శక్తికి శ్రీకారం.. ఇది ప్రతి తెలుగువాడి గర్వకారణం -- మంత్రి సత్యకుమార్ యాదవ్
- పుట్టపర్తి ఇక ఆధ్యాత్మిక క్షేత్రం మాత్రమే కాదు.. దేశ రక్షణ భవిష్యత్తును నిర్మించే కేంద్రం -- మంత్రి సత్యకుమార్ యాదవ్
- ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విజన్ -- సీఎం చంద్రబాబు దూరదృష్టితో పుట్టపర్తికి భారీ డిఫెన్స్ ప్రాజెక్ట్ -- మంత్రి సత్యకుమార్ యాదవ్
- దేశ భద్రతకు పునాది వేస్తున్న చారిత్రాత్మక కార్యక్రమంలో భాగస్వామ్యం కావడం గర్వంగా ఉంది -- మంత్రి సత్యకుమార్ యాదవ్
- రాయలసీమ ప్రతిభ, పట్టుదలకు ఈ ప్రాజెక్ట్ మరో గుర్తింపు -- మంత్రి సత్యకుమార్ యాదవ్
- భవిష్యత్ యుద్ధ విమానాల సాంకేతికతకు పుట్టపర్తి కేంద్రబిందువుగా మారనుంది -- మంత్రి సత్యకుమార్ యాదవ్
- యువతకు ఉద్యోగాలు.. రాష్ట్రానికి పరిశ్రమలు.. దేశానికి రక్షణ బలం అందించే ప్రాజెక్ట్ -- మంత్రి సత్యకుమార్ యాదవ్























**పుట్టపర్తి, కదిలించే వార్త, మే 15:--** రక్షణ రంగంలో భారతదేశాన్ని మరింత శక్తివంతమైన దేశంగా తీర్చిదిద్దే దిశగా, శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి మరో చారిత్రాత్మక ఘట్టానికి వేదికైంది. దేశ గర్వకారణమైన అడ్వాన్స్‌డ్ మీడియం కాంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్ (AMCA) ప్రాజెక్టుకు సంబంధించిన Aircraft Integration & Flight Test Centre (ADA) శంకుస్థాపన కార్యక్రమం శుక్రవారం బ్రహ్మనపల్లి సమీపంలో అత్యంత వైభవంగా జరిగింది. సుమారు ?15,800 కోట్ల భారీ పెట్టుబడితో ఏరోనాటికల్ డెవలప్మెంట్ ఏజెన్సీ (ఊణా), డీఆర్‌డీఓ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు కానున్న ఈ అత్యాధునిక డిఫెన్స్ ప్రాజెక్టు, భవిష్యత్తులో భారత రక్షణ సామర్థ్యాలను మరింత బలోపేతం చేయనుంది. దేశ భద్రతకు కీలకమైన ఫైటర్ ఎయిర్‌క్రాఫ్ట్ సాంకేతికత అభివృద్ధిలో ఈ కేంద్రం ప్రధాన పాత్ర పోషించనుంది. ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమంలో పాల్గొనడానికి కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శుక్రవారం ఉదయం పుట్టపర్తి విమానాశ్రయానికి చేరుకోగా, వారికి ఘన స్వాగతం లభించింది. ఈ సందర్భంగా రాష్ట్ర వైద్య మరియు ఆరోగ్యశాఖ మంత్రి, ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ని మర్యాదపూర్వకంగా కలిసి ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన ధర్మవరం పట్టు శాలువాతో సత్కరించారు. ధర్మవరం నేతన్నల కళాత్మక నైపుణ్యం, పట్టు వస్త్రాల ప్రత్యేకత, శతాబ్దాల చరిత్ర కలిగిన చేనేత వారసత్వాన్ని కేంద్ర మంత్రికి వివరించారు. దేశ రక్షణ శక్తికి పునాది వేస్తున్న ఈ చారిత్రాత్మక వేదికపై ధర్మవరం పట్టు వైభవాన్ని పరిచయం చేయడం ప్రతి ధర్మవరం వాసికి గర్వకారణమని మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు. మన నేతన్నల కళ కేవలం వస్త్రం కాదు... అది ధర్మవరం గౌరవం, ఆత్మగౌరవం అని ఆయన అన్నారు. అనంతరం బ్రహ్మనపల్లిలో నిర్వహించిన శంకుస్థాపన కార్యక్రమంలో కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తో కలిసి మంత్రి సత్యకుమార్ యాదవ్ పాల్గొన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా శ్రీ సత్యసాయి జిల్లా జాతీయ రక్షణ పటంలో కీలక కేంద్రంగా ఎదగనున్నదని, వేలాది మందికి ప్రత్యక్ష--పరోక్ష ఉపాధి అవకాశాలు కలగనున్నాయని, రక్షణ అనుబంధ పరిశ్రమలు, టెక్నాలజీ ఆధారిత పరిశ్రమలు వేగంగా అభివృద్ధి చెందనున్నాయని మంత్రి తెలిపారు. భారతదేశ రక్షణ రంగ చరిత్రలో కొత్త అధ్యాయానికి పుట్టపర్తి వేదిక కావడం ఆంధ్రప్రదేశ్‌కు గర్వకారణమని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టి, కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రానికి భారీ పెట్టుబడులు ఆకర్షితమవుతున్నాయని ఆయన పేర్కొన్నారు. రాయలసీమ నేలపై రక్షణ రంగ భవిష్యత్తు రూపుదిద్దుకుంటోంది... ఇది కేవలం ఒక ప్రాజెక్టు కాదు, యువత భవిష్యత్తుకు నూతన దిశ అని మంత్రి సత్యకుమార్ యాదవ్ అభివర్ణించారు.

Printed, Published, Owend by Neeruganti Shashikala& Printed at Sreenivasa Offset Printers D.No 12-73-A, Sai Nagar, Anantapur (Dt)APTEL/RNI NO/2021/81405 & Published at D. NO. 12-73-A, Sai Nagar. Anantapur . ANANTAPUR (Dt).(A.P) Editior Neeruganti Shashikala Cell : 6303427710